విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
సోమవారం 5, ఫిబ్రవరి 2024 8పేజీలు





స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రాల కొరకు

శ్రీ పద్మావతి మహిళా యూనివర్శిటీలోని భవనాలను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర – తిరుపతి : రానున్న సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూం మరియు కౌంటింగ్ కేంద్రంగా వినియోగించుటకు శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ లోని పలు భవనాలను కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ తదితర భవనాలను అందులోని గదులను కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా. జి. లక్ష్మీశ గారు, జెసి శుభం బన్సల్ లతో కలిసి స్వయంగా పరిశీలించారు.వీరి వెంట తిరుపతి ఆర్డీఓ నిషాంత్ రెడ్డి, ఇంఛార్జి అర్బన్ తాసీల్దార్ అశోక్ రెడ్డి,ఆర్ఎస్ డి.టి రామచంద్ర రెడ్డి తదితర అధికారులు ఉన్నారు.

16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

పారిశ్రామికవాడల మరియు గ్రామీణ బంద్ ను విజయవంతం చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయం

విశాలాంధ్ర – తిరుపతి : ఫిబ్రవరి 16వ తేదీన కేంద్ర కార్మిక సంఘాలు రైతు సంఘాల సమన్వయ సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా తిరుపతి బైరాగి పట్టెడలో గల ఎన్టీయూ భవనం నందు సన్నాహక (రౌండ్ టేబుల్) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సన్నాహక సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. రామానాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి ,సిఐటియు జిల్లా కార్యదర్శి వాణిశ్రీ టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు రెడ్డెప్ప నాయుడు, ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి రాధాకృష్ణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి హేమలత ఐఎఫ్టియు రాష్ట్ర నాయకురాలు భారతిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా యావత్తు ప్రజానీకాన్ని సన్నద్ధం చేయడం కోసం ఫిబ్రవరి 16వ తారీఖున దేశవ్యాప్త సమ్మెకు అన్ని కార్మిక రైతు ప్రజాసంఘాలు పిలుపునిచ్చాయి. ఆ పిలుపుని తిరుపతి జిల్లాలో అమలు చేయడం మనందరి బాధ్యత అన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బంద్ ఎందుకు నిర్వహిస్తున్నాము ప్రజానీకానికి వివరించాలని, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఉండాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు, విద్యుత్ సవరణ బిల్లు రద్దు చేయాలని 2021 లో విడుదల చేసిన ఐదు కనీస వేతనాలకు గేజిట్ విడుదల చేసి వాటిని అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం కాకుండా ఆపాలని కాంట్రాక్ట్ విధానం రద్దుచేసి అందరినీ పర్మినెంట్ చేయాలని స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కేంద్ర బడ్జెట్ లో నిధులు పెంచాలని ఉపాధి హామీ పథకం బలోపేతం చేసి పట్టణ ప్రాంతాల్లో కూడా ఈ పథకాన్ని అమలు చేయాలి పని దినాలు పెంచాలి రోజువారి వేతనం 600 రూపాయలు ఉండాలి అని ప్రజా రైతాంగ వ్యతిరేక విధానాలపై దేశ ప్రజానీకానికి వివరిస్తూ 16వ తారీఖున జరిగే బందును విజయవంతం చేయాలని అందుకోసం అన్ని నియోజకవర్గాలలో సమావేశాలు సభలు జరపాలని కార్మిక రైతాంగ ప్రజాసంఘాల నాయకులను సన్నద్ధం చేయాలి అని విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. అందుకోసం తొమ్మిదవ తేదీన అన్ని రాజకీయ పక్షాలతో సమావేశం నిర్వహించాలని వారి మద్దతు కోరాలని, 13వ తేదీన ప్రదర్శనలు స్కూటర్ ర్యాలీలు చేపట్టాలని 14 15 తేదీలలో ప్రచార యాత్రలు చేపట్టాలి అని ఈ రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయించింది. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఏఐటీయూసీ తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి అధ్యక్షుడు కెవైరాజా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ శివ వీధి వర్తక వ్యాపారుల సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్ శివకుమార్ ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్స్ వైయస్ మనీ ఉదయ్ కుమార్ గోవిందస్వామి ఆశా యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హేమావతి చాముండేశ్వరి హమాలి యూనియన్ జిల్లా కార్యదర్శి బాబు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నవీన్ నాయకులు మోహన్ రెడ్డి కార్తీక్ సురేష్ వెంకటేష్ అల్లాబకస్. మరియు నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు దేశానికి ఉపయోగపడాలి

ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ

విశాలాంధ్ర – రేణిగుంట : విద్యార్థులు భవిష్యత్తులో భారతదేశానికి ఉపయోగపడేలా తయారవ్వాలని తిరుపతి ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ పిలుపునిచ్చారు.రేణిగుంట డాక్టర్ బబీర్స్ తపస్య పాఠశాల నందు లర్నింగ్ ఉత్సవ్ ను తపస్య అధినేత విక్రమ్ శాలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ పాల్గొని లర్నింగ్ ఉత్సవ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ చిన్నారులు ప్రదర్శించిన ప్రయోగాత్మక పరికరాలు చాలా బాగున్నాయని తెలిపారు. భారత దేశానికి విద్యార్థులు భవిష్యత్తులో ఉపయోగపడే విధంగా తయారవ్వాలని సూచించారు. విక్రమ్ శాలి మాట్లాడుతూ 500 మంది విద్యార్థులు 250 ప్రాజెక్టులు ప్రదర్శనలో ఉంచడం విశేషమని కొని యాడారు. చదువులో తమ పాఠశాల విద్యార్థులు ఎల్లప్పుడూ ముందు ఉంటారని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల డైరెక్టర్ అనూష కు అభినందనలు తెలియజేశారు.

బీసీల సభను అడ్డుకునేందుకు చంద్రబాబు కుట్ర : అన్నా రామచంద్రయ్య

బీసీల అభ్యున్నతే మా ధ్యేయం: వెంగళరావు -బీసీలకు రక్షణ చట్టం తేవాలి: బీద మస్తాన్ రావు

విజయవంతంగా బీసీ సింహగర్జన సభ

విశాలాంధ్ర – తిరుపతి : బీసీలకు రాజ్యాధికారం దక్కేవరకు పార్టీలకతీతంగా బీసీ కులాలందరూ కూటమిగా ఏర్పడి సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆదివారం తిరుపతి ఇందిరా మైదానంలో బీసీల రాజ్యాధికారం కోసం మరో స్వాతంత్ర పోరాట రథయాత్ర ముగింపును ప్రజా సింహ గర్జన సభ పేరుతో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిర్వహించింది. ఈ ప్రజా సింహ గర్జన సభకు వేలాదిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్ గతేడాది డిసెంబర్ 7న శ్రీకాకుళం ఇచ్చాపురం నుండి చేపట్టిన మరో స్వతంత్ర పోరాట రథయాత్ర రాష్ట్రవ్యాప్తంగా 99 నియోజకవర్గాల్లో గ్రామ గ్రామాలకు రథయాత్ర వెళ్లి బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని తెలియపరిచారు. దేశ జనాభాలో అత్యధికులుగా ఉన్న వెనుకబడిన తరగతులకు చెందిన ప్రజలు నేటికీ రాజ్యాధికారాన్ని పొందే అవకాశం లేకుండా నేటి పాలకులు నయవంచన రాజకీయాలకు తెరలు తీసి బీసీలలో చీలికలు తీసుకొచ్చారని, ఆ చర్యల నుండి బీసీ ప్రజలను మేల్కొలిపి బీసీ లందరూ ఐక్యంగా ఉండి రాజ్యాధికారం సాధించుకోవడం కోసం పాటుపడాలనే లక్ష్యంతో ఈ రథయాత్ర కొనసాగిందన్నారు. 100వ నియోజకవర్గం తిరుపతిలో మరో స్వాతంత్ర పోరాట రథయాత్ర ప్రజా సింహ గర్జన సభతో ముగింపు పలికామన్నారు. ఈ సింహగర్జన సభకు వేలాదిగా రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా దేశ నలుమూలల నుండి బీసీ ముఖ్య నాయకులు హాజరై బీసీలకు దక్కాల్సిన హక్కులను, ఐక్యంగా ఉంటే వచ్చే లాభాలను వివరించారు. బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ అన్నా రామచంద్రయ్య మాట్లాడుతూ ఈ ప్రజా సింహ గర్జన సభకు బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రజలను రాకుండా చంద్రబాబు కుట్ర చేశారని అన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా నిర్వహించిన బీసీ సభకు బీసీ ప్రజలను రానివ్వకుండా అడ్డుకోవడం సిగ్గుచేటు అన్నారు. మా సీట్లు మాకిచ్చి ఓట్లు అడగాలని, సీట్లు ఇవ్వకపోతే అవకాశం ఉన్నచోట బీసీలు స్వతంత్రులుగా బరిలో దిగాలని పిలుపునిచ్చారు. 90 శాతం సీట్లు ఇచ్చే పార్టీకే మద్దతు తెలుపుతామని స్పష్టం చేశారు. గడిచిన ఎన్నికలలో చిత్తూరు జిల్లాలో 90 సీట్లు రావలసి ఉంటే కేవలం 12 మందికి మాత్రమే టికెట్లు కేటాయించడం బీసీల పట్ల రాజకీయ పార్టీలకు ఉన్న చిత్తశుద్ధి ఏంటో ఇట్టే తెలుస్తోందన్నారు. ఇకనైనా యావత్తు బీసీలు మేల్కొని బీసీల ఐక్యతకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. బీసీ ఎమ్మెల్యే స్థానాలు కబ్జా అవుతున్నాయని, అల్ప సంఖ్యాక వర్గానికి చెందిన వారే రాజ్యాధికారాన్ని అనుభవించడానికి బీసీల్లో చీలికతేస్తున్నారన్నారు. రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మాట్లాడుతూ ఐక్యమత్యంగా ఉంటూ బీసీ లందరు ఒక్క తాటిపైకి రావాలని, అప్పుడే దేశవ్యాప్తంగా ఉన్న బీసీలకు తగిన గుర్తింపు లభించి, రాజకీయంగా తగిన ప్రాధాన్యత లభిస్తుందన్నారు. సినీనటి కరాటే కళ్యాణి మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రతి ఒక్కరూ ఐక్య పోరాటం దిశగా అడుగులు వేయాలన్నారు. రాజ్యాధికారం కోసం చేపట్టిన ఈ మహా సంకల్పంకి ప్రతి ఒక్క బీసీ నాయకుడు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు నాగ సత్యం, వెంకట్రావు, మురళీకృష్ణ, మస్తానమ్మ, బడి సుధా యాదవ్, శంకర్ యాదవ్, రఫీ, జగన్నాథం, తులసి యాదవ్, రమణ యాదవ్, పెద్ద సంఖ్యలో బిసి సామాజిక వర్గ ప్రతినిధులు, యువత పాల్గొన్నారు.

మరింత బలపడనున్న శ్రీసిటీ-జపాన్ వ్యాపార బంధం

విశాలాంధ్ర– సత్యవేడు: భవిష్యత్తులో శ్రీసిటీ–జపాన్ వ్యాపార బంధం మరింత బలోపేతం అయ్యే దిశగా శ్రీసిటీ మార్కెటింగ్ బృందం చొరవ చూపుతోంది.గత వారం టోక్యో ఆటోమోటివ్ వరల్డ్ ఎక్స్‌పోలో పాల్గొనడంతో పాటు, ప్రస్తుతం జపాన్‌లో పర్యటిస్తూ చురుకైన మార్కెటింగ్ ప్రణాళికలను అనుసరిస్తోంది. ఇందులో భాగంగా జపాన్‌లోని భారత రాయబారి, జపాన్ ప్రభుత్వం మరియు అక్కడ పరిశ్రమలకు చెందిన సీనియర్ అధికారులతో శ్రీసిటీ బృందం సమావేశాలు నిర్వహించింది. జపాన్‌లో భారత రాయబారి సిబి జార్జ్‌తో నిర్వహించిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు (పరిశ్రమలు, మౌళిక సదుపాయాలు, పెట్టుబడులు) ఆర్.వీరా రెడ్డి, జమైకాలోని జపాన్ మాజీ రాయబారి, శ్రీసిటీకి సలహాదారు మసనోరి నకనో, శ్రీసిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) ఆర్. శివశంకర్, మరియూ డిప్యూటీ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) గోపి కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు శ్రీసిటీ ప్రగతి ప్రత్యేకతలను వివరించారు. ప్రస్తుతం 28 దేశాల చెందిన 210 కంపెనీలు శ్రీసిటీలో ఏర్పాటు అయ్యాయని, అందులో జపాన్ దేశ పరిశ్రమలు 30 ఉన్నట్లు చెప్పారు.శ్రీసిటీ భారతదేశంలో రెండవ అతిపెద్ద జపనీస్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ గా పేరొన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చురుకైన పారిశ్రామిక విధానాల ఫలితంగా శ్రీసిటీ మరింత వేగవంతమైన పురోగతిని సాధిస్తూ, ప్రధాన పెట్టుబడి గమ్యస్థానంగా మారిందంటూ

మరింత బలపడనున్న శ్రీసిటీ-జపాన్ వ్యాపార బంధం

(మొదటి పేజి తరువాయి)ఈ సందర్భంగా భారత రాయబారి ప్రశంసించారు.ఇంకా జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జెట్రో), మినిస్ట్రీ ఆఫ్ ఎకానమీ, ట్రేడ్, ఇండస్ట్రీ (మెటి) లకు చెందిన సీనియర్ ప్రతినిధులతో సైతం శ్రీసిటీ అధికారులు సమావేశమై చర్చించారు.జపనీస్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్లో చేపడుతున్న పనులు, శ్రీసిటీలోని జపాన్-ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఫర్ మాన్యుఫ్యాక్చరింగ్ (జిమ్) పనితీరు, ఇతర వ్యాపార వ్యవహారాలపై వీరు ప్రధానంగా చర్చలు జరిపారు. ఎస్ఎంబిసి బ్యాంక్, మిజుహో బ్యాంక్, జపాన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులతో సమావేశమై పెట్టుబడులు, ఇతర అంశాలపై చర్చించారు.శ్రీసిటీ ప్రయత్నాలు మంచి ఫలితాలను సాధిస్తాయని, జపాన్తో శ్రీసిటీ వ్యాపార బంధం మరింత బలోపేతం అవుతుందంటూ శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. జపనీస్ ప్రభుత్వ, వ్యాపార, పారిశ్రామిక సంస్థల సహకారం శ్రీసిటీ పారిశ్రామిక కేంద్రంగా మరింత ఎదగడానికి దోహదం చేస్తుందని అన్నారు.

ఎమ్మెల్యే ఆదిమూలంకు ప్రజల నుంచి పెరుగుతున్న ఆదరణ

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ : నారాయణ వనం సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వారం రోజుల క్రితం వైకాపా నుంచి తెలుగుదేశం పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చూసుకొని అమరావతిలో జాతీయ టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను కలిసిన విషయం అయితే ఆయన వైకాపాను వీడుతున్నట్టు వీడియోలో రిలీజ్ చేయడంతో రాష్ట్రం మొత్తం సంచలంగా మారింది ఒక దళిత ఎమ్మెల్యేను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హీనంగా చులనగా బానిసగా చూస్తున్నారని ఆదిమూలం ఆరోపించిన విషయం విధతమే సత్యవేడు నియోజకవర్గంలో ఖనిజ సంపద మొత్తం దోచుకోవడంలో మంత్రి పెద్దిరెడ్డి అతని అనుచరులు పాత్ర అధికంగా ఉందని ప్రశ్నించిన ఎమ్మెల్యే ఆదిమూలం కు 2024 లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సీటు రాకుండా ఎన్నో రకాలుగా కుయుక్తులు పన్ని చివరకు సీఎం జగన్మోహన్ రెడ్డి చొరవతో తిరుపతి ఎంపీ సీట్లను ఖరారు చేశారు కానీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఖనిజ సంపాద మొత్తాన్ని లూటీ చేయడం వలన తప్పు ఎమ్మెల్యే పై పడుతుందని గ్రహించిన వీరు అగడాలను భరించలేక వైకాపాను వీడుతున్నట్టు ప్రకటించారు దోపిడి మంత్రిది నిందలు మాకా ఉంటూ మండిపడడం జరిగింది అయితే ఎమ్మెల్యే ఆదిమూలం పార్టీని వీడుతున్నారని తెలియడంతో మంత్రి కనుసన్ను లో ఎమ్మెల్యే పై పరోక్షంగా దాడికి ప్లాన్ చేసుకుంటున్నారు ఆ ప్లాన్ లో రెడ్లు ద్వారా ఆదిమూలంను తిట్టడం దళితులు చేత ఆయన దిష్టిబొమ్మ బొమ్మలను కాల్చడం వంటి పనులకు పూనుకున్నారు ఇంత జరుగుతున్నా ఎమ్మెల్యే ఏ ఒక్కరి పైన మళ్లీ పత్రికల్లో సోషల్ మీడియాలో ద్వారా విమర్శలు చేయించలేదు గత రెండు రోజులు వరకు సత్యవేడు వైకప్ప ఇన్చార్జిగా తిరుపతి ఎంపీ గురుమూర్తిని ప్రకటించారు ఆ తర్వాత ఆయనని మళ్లీ తిరుపతి ఎంపీకి కేటాయించి సత్యవేడు ఇన్చార్జిగా కార్వేటినగరంకు చెందిన నూక తోటి రాజేష్ ను పట్టించారు రాజేష్ ను అధిష్టానం ప్రకటించడంతో నియోజకవర్గంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు అందరూ నిరుత్సాహానికి గురై నిశ్శబ్దంగా ఉండి పోయారు దళిత ఎమ్మెల్యేకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నిస్తున్నారు శనివారం కే వి బి పురం మండలం కి చెందిన దళిత యువకులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యేకు జరిగిన అవమానాన్ని గుర్తిస్తూ సిటీ కేసు నమోదుకు ఫిర్యాదు చేశారు దీంతో ఆదిమూలం కు రోజు రోజుకు మద్దతు పెరుగుతున్న ఇకపోతే ఎమ్మెల్యే ఆదిమూలం వద్ద పనులు చేసుకున్న వ్యక్తులు కూడా ఆయన్ని విమర్శించడం ఎంతవరకు న్యాయమన్నారు ఇలాగే జరుగుతుంటే దళిత అందరూ ఏకమవుతామని హెచ్చరిస్తున్నారు.

పూతకోస్తున్న మామిడి తోటలు

సూచనలు ఇవ్వని అధికారులు -ఆందోళన లో మామిడి యాజమాన్యం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- మామిడి పూత సాధారణంగా డిసెంబర్ జనవరి మాసాలలో ఫిబ్రవరి మొదటి వారానికి వరకు పూత పూస్తుంది 8 నెలల పాటు చేపట్టే యాజమాన్య పద్ధతులు నాలుగు నెలలపాటు చేపట్టే పద్ధతులు మరో ఎత్తు.మాసం మొత్తం పూత కాలం ఉంటుంది. పోతా ఒకేసారి రాకపోవడంతో సస్యరక్షణ చర్యలు చేపట్టడంలో కోత కోయడం లో రైతులకు ఇబ్బంది ఎదురవుతున్నాయి మామిడి తోటలను సాగు చేసే రైతులు పూతక ముందు, పూతదశలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వలన పూత ఆలస్యంగా రావడం మరియు ఒకేసారి రాకపోవడం వంటి పరిస్థితులు ఎదురవుతుంటాయి. మండలంలో సుమారు మామిడి తోట యాజమాన్యం సంఖ్య ఎక్కువగా ఉన్నాయి. వీటికి సరైన అవగాహన కల్పించడంలో ఉద్యానవన శాఖ అధికారులు ప్రతి ఏడాది నిర్లక్ష్యం వహించడం వల్ల మామిడి రైతులు తీవ్రంగా నష్టపోతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి.ఈ యాడాది మామిడి తోటలు ఆలస్యంగా పూతకొస్తున్నాయి. జనవరి ఆఖరి వారానికల్లా పూర్తి స్థాయి పూత రావాల్సి ఉండగా 40 శాతం చెట్లే పూత పట్టాయి. నాలుగేళ్లు వరసగా నష్టాలు మూటగట్టుకున్న మండల మామిడి రైతులు ఈ సీజన్‌పై ఆశలు పెంచుకున్నారు. వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులు రైతులకు ఒకింత ఆందోళన కలిగిస్తున్నాయి.పూతకు వస్తున్న మామిడి తోటలలో మామిడి పూత దశలో జాగ్రత్తలు సస్యరక్షణ చర్యలు. ఆకుపచ్చ, పూతమాడు, నల్ల మచ్చ తెగుళ్లు మామిడి పూత సమయంలో ఆశిస్తాయి, వర్షాలు లేదా పొగ మంచు అధికంగా ఉన్న సమయంలో ఈ తెగుళ్లు ఆశిస్తాయి. ఈ ఏడాది కాస్త పొగ మంచు వాతావరణం ఎక్కువగానే ఉంది.వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులు రైతులకు ఒకింత ఆందోళన కలిగిస్తున్నాయి. రోజుల తరబడి మబ్బులు పట్టి, పొగమంచు కమ్ముకుంటుండటంతో చీడపీడల దాడి ఉధృతమవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. గతఏడాది తీవ్రంగా నష్టపరిచిన 'పండు ఈగ' ఉనికి కలవర పెడుతోంది. చీడపీడల నుంచి రక్షించుకునేందుకు ఈ సీజన్ లో ఇప్పటికే ఒకదప వేల రూపాయలు ఖర్చు పెట్టి మందులు పిచికారి చేస్తున్నారు. సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించి పూతను సంరక్షించుకుంటేనే ఆశించిన దిగుబడి వస్తుందని పండ్ల తోటల యాజమాన్యం ఆశలు చిగురిస్తున్నాయి . పోతకు రాళ్ల తోటలో పూత వచ్చే సమయంలో వాతావరణ పరిస్థితులు అధిక ప్రభావాన్ని చూపుతాయి ఎంత చలి ఎక్కువగా ఉంటే అంత ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. రాత్రిపూట 15 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రత నమోదైతే మెరుగైన ఫలితాలు ఉంటాయి. పోతదశలో నీటి తడులు నిలిపివేసి బెట్ట పరిస్థితులు కల్పిస్తే సాకియా పెరుగుదల నిలిచిపోయి మొక్కకు తగినంత విశ్రాంతి లభిస్తుంది. దీనివల్ల చెట్టు పూత సమయానికి సరిపడ పిండి పదార్థం నిలువు చేసుకోవడమే కాకుండా కొమ్ములు పూర్తి పక్వతకు చేరుకొని ఎక్కువ పూత రావడానికి దోహదపడతాయి. పువ్వు మొగ్గ ఏర్పడిన తర్వాత నీటి తడులు మిర్చి పై పాటుగా ఎరువులు వేసుకోవాలి. చెట్టు వయసును బట్టి సాధారణంగా ఎరువులు వాడాలి. ఈ సమయంలో జాగ్రత్తలు తీసుకోకపోతే పోత సమయంలో తేనెమంచు పురుగు, తామర పురుగు, ఆకు చుట్టు. పూత చుట్టు ,పిండి నల్లి పురుగు లు ఈ రకంగా నష్టాలు కలిగిస్తాయి. ఐ ఆశించినట్లు గుర్తించిన వెంటనే తగు మందులు స్ప్రే చేసుకోవాలి. మామిడిలో పూత చాలావరకు వాతావరణ పరిస్థితులు పైన రైతులు చేపట్టే యాజమాన్యం చర్యలు పైన ఆధారపడి ఉంటుంది. ముఖ్యంగా డిసెంబర్ మాసంలో సగటు ఉష్ణోగ్రత పరిస్థితులు బట్టి పోత రావడానికి అనుకూలం ఈ పరిస్థితుల్లో తేడాలు వస్తే పోత రావడంలో మార్పులు ఉంటాయి కాబట్టి పూతకు ముందు రెండు నెలలు తోటలకు నీటి త్రదులు ఇవ్వడం పూర్తిగా నిలిపివేయాలి పూతకు ముందు భూమిలో తడి ఉంటే, చెట్లలో పూర్తకు బదులు ఆకు ఇగుర్లు వస్తాయి. డిసెంబర్ చివరిలో పూత వచ్చిన అనంతరం ప్రతి 10 నుంచి 15 రోజులకు ఒకసారి భూమి లో తేమను బట్టి క్రమం తప్పకుండా నీటి తడులు ఇవ్వాలి. మండలంలో ఎక్కువ శాతం తోటలో ఉన్నాయి దేశంలో లభించే అన్ని రకాల మామిడి పండ్లు ఇక్కడ లభ్యమవుతాయి. బంగినపల్లి, దసేరి ,చెరకు రసాలు, తోతపరి, పంచదార, సుందరి, పొనాస, నీలం ,కొత్తపల్లి కొబ్బరి లాంటి వివిధ రకాల మామిడి పండ్లు ఈ ప్రాంతంలో సాగు అవుతాయి నాణ్యతలో ఇక్కడ మామిడి పండ్లు నెంబర్ వన్ గా నిలుస్తాయి బంగారు వర్ణం లా నిగనిగలాడుతూ మధురమైన రుచిని కలిగి ఉండడంతో మార్కెట్లో మంచి డిమాండ్ ఉంటుంది. అందుబాటులో ఈ మండలంలో జ్యూస్ ఫ్యాక్టరీ ఉన్నప్పటికీ కంపెనీకి సంబంధించిన యాజమాన్యం మామిడి తోట యాజమాన్యంలో సలహాలు సూచనలు ఇచ్చిన దాఖలాలు లేవు ఫలాలు ఆశించడమే గాని ఫలితాలు చేకూరే విధంగా సహాయ చర్యలు చేపట్టడంలో వారు రైతులకు సహకారం అందించరు. ఈ దశలో రైతులు వారి ఆలోచనలు ధోరణిలో పంటను కాపాడుకోవడంలో వారు అనేక ప్రయత్నాలు చేస్తూ చేస్తున్నారు. ఉద్యానవన శాఖ అధికారులు మామిడి తోట యాజమాన్యాలకు పాటించాల్సిన పద్ధతులపై సూచనలు సలహాలు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

కాలువల్లో, రోడ్లపై చెత్త వేస్తే తగిన చర్యలు - కమిషనర్ అదితి సింగ్

విశాలాంధ్ర - తిరుపతి నగరం: తిరుపతి నగర పరిధిలో కాలువల్లో, రోడ్లపై చెత్త వేస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ ఆదివారం ఉదయం కొన్ని ప్రాంతాల్లో జరిమానాలు విదించిన తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ ఐఏఎస్. తిరుపతి నగరంలోని 18,19,20 వార్డుల్లో మస్టర్ పాయింట్లను పరిశీలించి, సీతమ్మ రోడ్డు, మహిళా యూనివర్సిటీ రోడ్డు, ఎస్వీ నగర్ రోడ్డు, ప్రకాశం రోడ్డు, గాంధీ రోడ్డులను పరిశీలించారు కమిషనర్ అదితి సింగ్. బండ్లను కడిగి రోడ్డుపైకి ఆ నీటిని వదులుతున్న ఒక షాప్ వారికి జరిమానా విదించమని కమిషనర్ ఆదేశాలు జారీ చేసారు. టీ షాపు వద్ద టీ కప్పులను బైట పారేసి వుండడంతో వారికి, ఒక కిరాణ షాపు వద్ద చెత్త వేసి వుండడంతో వారికి, పూల మార్కెట్ వద్ద ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తుండడాన్ని గమనించి వారికి కూడా జరిమానాలు విదించమని ఆదేశాలు జారీ చేసారు. కొన్ని చోట్ల కాలువలు శుభ్రం చేయించాలని పారిశుధ్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించాలన్నారు. రోడ్లపై వేసిన కంకరను తీసివేయించాలన్నారు. అనంతరం తూకివాకం వద్ద ఉన్నటువంటి ప్లాంట్లను సందర్శించి, ప్లాంట్లు యొక్క పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ అదితి సింగ్ ఐఏఎస్ మాట్లాడుతూ తిరుపతిని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి పైన ఉందని, కాలువల్లో, రోడ్లపై ఎక్కడ గాని చెత్త వేయరాదని, మునిసిపల్ పారిశుధ్య సిబ్బందికి తడి పొడి చెత్తలను వేరువేరుగా అందించి తిరుపతి పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అదేవిధంగా పారిశుధ్య సిబ్బందికి సూచనలు జారీ చేస్తూ ఎప్పటికప్పుడు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య ఉన్నారు.

నెల్లూరు సిటీ అభ్యర్థి ఎంపికపై సంబరాలు

విశాలాంధ్ర - గూడూరు : నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్ పేరు వైసీపీ ఖరారు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గూడూరు వైసీపీ మైనారిటీలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డ్ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ గఫూర్, పార్లమెంట్ సభ్యులు షేక్. కాలేషా, జీ. జలీల్ తదితరులు మాట్లాడుతూ

గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త, శాసన మండలి సభ్యులు మేరిగ మురళీధర్ ఆదేశానుసారం నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డిప్యూటీ మేయర్ మొహమ్మద్ ఖలీల్ అహ్మద్ ను ప్రకటించిన సందర్భంగా ముస్లిం మైనారిటీ నాయకులందరూ నియోజకవర్గం మొత్తం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిమన్నారు. సీఎం ముస్లింల పక్షపాతి అని మరోసారి స్పష్టమైందన్నారు. లక్ష ఓట్ల మెజారిటీతో ఖలీల్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం జామియా మసీదు వద్ద పెద్ద ఎత్తున మైనారిటీ నాయకులు బాణాసంచా పేల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాబు, మస్తాన్, అబ్దుల్, పండు, జీలాని, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల సమస్య పరిష్కారానికి ఐఎఫ్టియు అండగా నిలుస్తుంది

విశాలాంధ్ర - తిరుపతి : రాష్ట్రంలో ఆశా వర్కర్లు తమ సమస్యల పరిష్కారం కోసం చేసే పోరాటానికి ఐఎఫ్టియు సంపూర్ణ మద్దతు ఇస్తుందని వారు వెన్నంటే నిలుస్తుందని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పి. ప్రసాద్ చెప్పారు. ఆదివారం తిరుపతి నారాయణపురం లోని ఐఎఫ్టియు కార్యాలయంలో ఆశ వర్కర్స్ ఫెడరేషన్ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఆశా వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షురాలు వై. కన్మణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పి. ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాకుండా దేశంలో మహిళా కార్మికులు తీవ్రంగా శ్రమ దోపిడీకి గురవుతూనే ఉన్నారని వివరించారు. కార్పొరేట్, ప్రైవేట్ సంస్థలతో పోటీ పడుతూ నేటి పాలకుల సైతం మహిళా కార్మికుల శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని చెప్పారు. ఈనేపథ్యంలో అంగన్వాడీ వర్కర్లు 42 రోజుల పాటు చేసిన సమ్మె స్ఫూర్తిదాయకంగా సాగిందని అన్నారు. వారు చేసిన పోరాటాలు భవిష్యత్తులో కార్మిక వర్గ పోరాటాలకు ఎంతో స్ఫూర్తిని అందిస్తాయని తెలిపారు.రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయపనేని హరికృష్ణ మాట్లాడుతూ స్వచ్ఛంద వర్కర్స్ అయినా ఆశా వర్కర్లపై ప్రభుత్వ దోపిడి కొనసాగుతోందని చెప్పారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆశా వర్కర్ల సంఖ్యను పెంచకపోవడంతో ఉన్నవారిపైనే అదనపు పని భారం పడుతోందని, కానీ జీతాలు మాత్రం గౌరవ వేతనాలుగా ఇస్తున్నారు తప్ప కనీస వేతనాలు అమలు చేయకపోవడం దారుణం అన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు ఏఎన్ఎంలు, అధికారులు సైతం పనులు చెబుతుండడం బాధాకరమన్నారు. సెలవు దినాలలో కూడా వారిని పనులకు పురమాయించడం ఎంతవరకు సబబని ఆయన ప్రశ్నించారు. దీనికి వ్యతిరేకంగా ఆశా వర్కర్లు పోరాటాలకు సిద్ధం కావాలని ఆర్. హరికృష్ణ పిలుపునిచ్చారు. ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షురాలు జి. భారతి, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సుబ్రహ్మణ్యం, చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్రనాథ్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడంలో ఆశ వర్కర్లు అగ్రభాగాన ఉన్నారని వివరించారు. అయితే వారికి ఇస్తున్న వేతనాలు మాత్రం చాలా తక్కువగా ఉన్నాయని అన్నారు. చాలీచాలని జీతాలతో ఆశ వర్కర్లు విధి నిర్వహణలో భాగస్వాములు అవుతున్నారని తెలిపారు. దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఏఐకేఎంఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు పి. వెంకట రత్నం మాట్లాడుతూ పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్న స్ఫూర్తితో ఆశ వర్కర్లు సైతం తమ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం పోరాటాలకు సిద్ధం కావాలని చెప్పారు. పాలకులు తమ స్వలాభారం చూసుకుంటూ కష్టపడి పనిచేస్తున్న మహిళా కార్మికుల గురించి పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ఆశ వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎఫ్టియు అనుబంధం) వర్కింగ్ ప్రెసిడెంట్ జై గంగాదేవి మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ ఫెడరేషన్ కార్యదర్శి పి. రాణి, అలాగే కవిత, నందిని, కళ తదితరులు పాల్గొన్నారు.

చిన్నపిల్లల ఆరోగ్యం పట్ల చాలా శ్రద్ధ అవసరం

డాక్టర్ పులివర్తి త్రిష్యా రెడ్డి - చిన్నపిల్లల ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - పాకాల : చిన్నపిల్లల ఆరోగ్యం పట్ల చాలా శ్రద్ధ వహించాలని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పులివర్తి నాని కోడలు డాక్టర్ పులివర్తి త్రిష్యా రెడ్డి తెలిపారు. ఆదివారం పాకాల మండలంలోని దామలచెరువు మ్యాంగో నగర్ వద్ద పులివర్తి త్రిష్యా రెడ్డి ఆధ్వర్యంలో చిన్న పిల్లల ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న పిల్లల ఆరోగ్యం పట్ల పెద్దలు చాలా శ్రద్ధ వహించాలని చిన్నపిల్లల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు నిపుణులైన చిన్న పిల్లల డాక్టర్ల వద్దకే వెళ్లాలన్నారు. ప్రస్తుతం హాస్పిటల్స్ లో వ్యాధికి తగిన మందులు మాత్రమే ఇవ్వకుండా అధిక రకాలైన మందులు ఇస్తున్నారని అలా చేయడం వల్ల పిల్లలలో సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయన్నారు. కావున తగిన మందులు మాత్రమే వాడాలని ఇలాంటి విషయాల్లో పెద్దలు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. భవిష్యత్తులో మండలంలో చిన్నపిల్లల కోసం మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. తమ కుటుంబ సభ్యుల సహకారంతో మండలంలో చిన్న పిల్లల ఆసుపత్రి నిర్మించాలనే ఆలోచనతో ఉన్నట్లు తెలిపారు. పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ దామల చెరువులో గత వారం రోజులుగా తాను పర్యటిస్తున్నానని ఇక్కడ డ్రైనేజీ , మంచినీటి సమస్య అధికంగా ఉన్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. దీని కారణంగా చిన్న పిల్లలలో డమేరియా వంటి అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అందుకే మొట్టమొదటగా దామల చెరువు లో తమ కోడలు వారి మిత్ర బృందం సహకారంతో ఉచిత మెగావైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఇకపై మండల వ్యాప్తంగా మరిన్ని ఉచిత మెగా వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజల ఆరోగ్యం కోసం శాశ్వత పరిష్కారం చూపాలన్నదే తమ కుటుంబ అభిమతమని 45 వేల మంది జనాభా కలిగిన పాకాల మండలంలో పూర్తిస్థాయి వసతులతో ఆసుపత్రులు లేవన్నారు ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, మందులు అందుబాటులో లేవని ఆరోపించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 500 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి నాణ్యమైన మందులను , ఆరోగ్య కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పులివర్తి నాని, ఆయన తనయుడు పులివర్తి వినీల్, టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తికి ఎస్ఐ లు కావలెను

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి పోలీసు స్టేషన్లలో ఎస్ఐ ల కొరత ఏర్పడింది. సుమారు మూడు మాసాలుగా ఇక్కడ ఎస్ఐ లు లేక పోయినా ఖాళీల భర్తీకి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోక పోవడం విమర్శలకు తావిస్తోంది. శ్రీకాళహస్తి 1వ పట్టణ పోలీసు స్టేషన్ లో పని చేస్తున్న ఎస్ఐ తిమ్మయ్యకు పదోన్నతి రావడంతో ఆయన బదిలీపై వెళ్లారు. అప్పటి నుంచి ఈ పోస్టు ఇక్కడ ఖాళీగా ఉంది. ఇక శ్రీకాళహస్తి గ్రామీణ పోలీసు స్టేషన్ లో పని చేస్తున్న విజయకుమార్ నాయక్ విధుల్లో చేరిన నెల రోజుల లోపే ఇతర ప్రాంతానికి వెళ్లి పోయారు. ఈ పోలీసు స్టేషన్ లో కూడా సుమారు నాలుగు నెలలుగా ఎస్ ఐ పోస్టు ఖాళీగా ఉంది. ఈ కారణంగా ఈ రెండు పోలీసు స్టేషన్లలో సీఐలే అదనపు బాధ్యతలు చూసుకోవాల్సి వస్తోంది. వాస్తవానికి శ్రీకాళహస్తి 1వ పట్టణ పోలీసు స్టేషన్, శ్రీకాళహస్తి గ్రామీణ పోలీసు స్టేషన్ ఎంతో కీలకమైనవి. 1వ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయం వస్తుంది. ఆలయానికి నిత్యం వేలాది మంది భక్తులు వస్తున్నందున ఏదో ఒక సమస్య వస్తూ ఉంటుంది. ఇక ఈ స్టేషన్ పరిధిలో ప్రముఖ వ్యాపార కేంద్రాలు కూడా ఉన్నాయి. ఇలాంటి స్టేషనుకు ఎస్ఐ పోస్టు నెలల తరబడి భర్తీ చేయకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇక శ్రీకాళహస్తి గ్రామీణ పోలీసు స్టేషన్ పరిధిలో 46 పంచాయతీలు ఉన్నాయి. శ్రీకాళహస్తి మండలం తిరుపతి జిల్లాలనోనే అతి పెద్దది. ఇలాంటి చోట ఎస్ఐ పోస్టు ఖాళీగా ఉంచడం ఆశ్చర్యం కలిగిస్తోంది. రాజకీయ కారణాలతోనే ఈ రెండు పోలీసు స్టేషన్లలో ఎస్ఐ పోస్టులు ఖాళీగా ఉంచారనే విమర్శ ఉంది. అది ఎలా ఉన్నా సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఈ రెండు పోలీసు స్టేషన్లలో ఎస్ఐ పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రాబోయే ఎన్నికలకు జనసేన పార్టీ సిద్ధం

-జనసేన జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ప్రసాద్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాబోయే ఎన్నికలకు జనసేన పార్టీ సిద్ధమని జనసేన జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ప్రసాద్ తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలతో జిల్లా కార్యదర్శి కొట్టేసాయి ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొని రాబోయే ఎలక్షన్లలో జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీతో కలిసి ఉమ్మడి ప్రభుత్వం స్థాపించే దిశగా కార్యక్రమాలు మరియు ప్రచారం నిర్వహించాలని చర్చించడం జరిగింది. అలాగే నూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించడం జరిగింది. దీనితోపాటు జనసేన పార్టీ ఎలక్షన్ల ప్రచార కమిటీ రాయలసీమ జోన్ లో సభ్యులుగా నియమించబడిన కొట్టే సాయి గారికి మరియు మాధవ్ మహేష్ గారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కుమార్, జానీ భాష,మరియు శ్రీకాళహస్తి నియోజకవర్గం కాపు సంక్షేమ సేన అధ్యక్షులు అరిగెల వేణుగోపాల్, శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు పసుపులేటి నవీన్ కుమార్, జనసేన నాయకులు చిరంజీవి, లోకేశ్,నవీన్, లీలాధర్, తంగవేలు, సాయి, మీర్జా ,శివ, పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జననేత జగనన్నకు జేజేలు..!

చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరిస్తామన్న స్థానికులు

- ఓటేరులో చెవిరెడ్డి లక్ష్మీ పర్యటన

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : జననేత జగనన్నకు ఓటేరు ప్రజలు జేజేలు పలికారు. తిరుపతి రూరల్ మండలం ఓటేరు పంచాయతీ పరిధిలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ చేపట్టిన గడప గడపలో ఆత్మీయ పలకరింపు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహంకు పూల మాల వేసి నివాళులు అర్పించిన ఆమె ఆ తర్వాత గడప గడపకు వెళ్లి ఆత్మీయంగా పలుకరిస్తూ సంక్షేమ జాబితాను అందించారు. గత నాలుగున్నర ఏళ్లలో జగనన్న అందించిన సంక్షేమం, స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును వివరిస్తూ.. ఇంకా చేయాల్సిన అభివృద్ధి పనుల గురించి తెలుసుకున్నారు. ఇంటి ముందుకు వచ్చిన ఆమెకు స్థానిక మహిళలు హారతి పట్టి సాదర స్వాగతం పలికారు. తండ్రికి తగ్గ తనయుడుగా జనం ముందుకు వచ్చిన తన బిడ్డ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేయగా స్థానిక ప్రజల నుంచి సానుకూలత వ్యక్తమైంది. కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును తలుచుకున్న కొంత మంది మహిళలు, వయో వృద్ధులు తప్పకుండా చెవిరెడ్డి బిడ్డ మోహిత్ రెడ్డికి ఓటు వేసి రుణం తీర్చుకుంటామని మాట ఇచ్చారు. యువకుడు, చదువుకున్న వ్యక్తి, పెద్దల పట్ల గౌరవం కలిగిన మోహిత్ రెడ్డి ప్రజా జీవితంలోకి వచ్చినందున తమకు అంతా మంచే జరుగుతుందని విశ్వసిస్తున్నట్లు పలువురు మహిళలు తమ మనసులో మాటను బహిర్గతం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ధార్మిక క్షేత్రంలో దాపరికాలెందుకు:బిజెపి

విశాలాంధ్ర - తిరుపతి : తిరుమలలో జరుగుతున్న ధార్మిక సదస్సులలో.. తీసుకునే నిర్ణయాలను వెబ్సైట్లో పెట్టకుండా గుప్తంగా ఉంచడంలో ఆంతర్యం ఏమిటని... భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి టీటీడీ ని ప్రశ్నించారు.ఆదివారం ఉదయం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. టీటీడీకి చెందిన వందల , వేల కోట్ల రూపాయల ఆస్తులు పక్కదారి వెళ్తున్నాయని ఆయన ఆరోపించారు. ధార్మిక సదస్సులో ధర్మాచార్యులు వీటిపై టీటీడీని ప్రశ్నించాలని ఆయన కోరారు. తిరుచానూరు హైవే రోడ్డులో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన భవన సముదాయాన్ని తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం గా వినియోగించుకుంటున్నారని విమర్శించారు .. అయితే ఈ భవనానికి నెలకి 21లక్షల రూపాయలు ప్రభుత్వానికి చెల్లిస్తామని .. కోర్టులో రాతపూర్వకంగా తెలిపినా.. టిటిడి కి రెండు సంవత్సరాల గడుస్తున్నా ఇంతవరకు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని టీటీడీ నిలదీశారు. తిరుమలలో వేల సంవత్సరాలుగా ఉన్న ప్రాచీన కట్టడమైన పార్వేటి మండపాన్ని తొలగించడం పై ఆయన మండిపడ్డారు. తిరుమలలో ఓవైపు ధార్మిక సదస్సు జరుగుతున్నా ,మరోవైపు రాజకీయ సదస్సు పాలక పార్టీ నిర్వహించడం పై ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వానికి ద మ్ముంటే క్రిస్టియన్ , ముస్లిం మిషన్ ల నుండి ఒక రూపాయి తీసుకుని రాగలరా అని ఆయన ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో భాజపా నాయకులు అజయ్ కుమార్ వరప్రసాద్ డాక్టర్ శ్రీహరిరావు పాల్గొన్నారు..

జెట్టిగుంట అంజమ్మకు పులివర్తి నాని శ్రద్ధాంజలి

విశాలాంధ్ర -పాకాల : మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జనార్ధన్ రెడ్డి తల్లి జెట్టి గుంట అంజమ్మకు చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పులివర్తి నాని శ్రద్ధాంజలి ఘటించారు. ఆదివారం అంజమ్మ దశదిన కర్మ క్రియల సందర్భంగా పాకాల మండలం సామిరెడ్డి పల్లి గ్రామపంచాయతీ సామిరెడ్డి పల్లెలోని జనార్ధన్ రెడ్డి నివాసానికి వెళ్లి అంజమ్మ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు టిడిపి ,జనసేన నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసంద్రమైన బోయకొండ-అధిక సంఖ్యలో భక్తులు

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ ను దర్శించుకోవడానికి అధిక సంఖ్యలు 6 గంటల నుండి క్యూ లైన్ లందు భక్తులు బారులు తీరారు ఆంధ్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి మొక్కులు తీర్చుకోవడానికి శనివారం రాత్రి బోయకొండ చేరుకుని భక్తులు ముడుపులను అమ్మవారికి సమర్పించు దానికి అధిక సంఖ్యలో మహిళలు చిన్నపిల్లలు బోయకొండ చేరుకున్నారు ఆదివారం సెలవు రోజు కావడంతో అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారని భక్తులు తెలిపారు భక్తులు సౌకర్యం కోసం ఆలయ ఈవో చంద్రమౌళి త్రాగినీరు తీర్థప్రసాదాలు అందరికీ అందేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు వికలాంగులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసి దర్శనం చేసుకునేలా సౌకర్యం కల్పించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాగరాజు రెడ్డి పాలకమండలి సభ్యులు ఆలయ అర్చక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి లో పించన్ పంపిణీ

విశాలాంధ్ర-చౌడేపల్లి :మండలం లోని దుర్గసముద్రం గ్రామపంచాయతీ బుటకపల్లి కి చెందిన శ్రీనివాసులు రెడ్డి గత పదిహేను రోజులు గా వై.యస్సార్ ఆరోగ్య శ్రీ పథకము ద్వారా తిరుపతి రుయాఆసుపత్రి లో చికిత్స తీసుకుంటున్నారు. ఈ క్రమం లో అతను పించను తీసుకోక పోతే వెనక్కు వెళ్తుందని భావించిన సి.13 వాలంటీర్ గిత్తిరి రాం దాస్ తిరుపతికి వెళ్ళి శ్రీనివాసులు రెడ్డి కి పించను పంపిణీ చేశాడు.శ్రీనివాసుల రెడ్డి వాలంటీర్ గిత్తిరి రాం దాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

ఛేర్మెన్ కు సన్మానం

విశాలాంధ్ర - వి.కోట : రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ యస్. యమ్. పవిత్ర మురళి కృష్ణ ను స్థానిక విశ్వ బ్రాహ్మణ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆదివారం ఛేర్మెన్ ను మండలానికి ఆహ్వానించిన సంఘ సభ్యులు స్థానిక పెద్దపులి గంగమ్మ గుడి ఆవరణలో సమావేశమై సన్మానించిన అనంతరం మండలంలోని విశ్వ బ్రాహ్మణుల అభివృద్ధి కి సహకరించాలని కోరారు. గంగమ్మ గుడి ఆవరణలో కొత్తగా నిర్మిస్తున్న కాళికాదేవి ఆలయ పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఛేర్మెన్ మురళీకృష్ణ మాట్లాడుతూ మండల విశ్వ బ్రాహ్మణులు సంఘానికి చేయూత ఇస్తామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి ఊరిలోను విశ్వ కర్మ విగ్రహాలను పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల విశ్వ బ్రాహ్మణులు సంఘం అధ్యక్షుడు తిప్పరత్నాచారి, సురేష్ , కుమార్ నాగరాజు లతో పాటు పలువురు పాల్గొన్నారు. ఇదే కార్యక్రమంలో భాగంగా శిల్పి బాలాజీ ఆచారి వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని బహూకరించారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్

విశాలాంధ్ర - వి.కోట : మండల పరిధిలో అక్రమంగా తరలుతున్న ఇసుక రవాణా పై పోలీసులు గట్టి నిఘా పెట్టారు. ఈ విషయమై ఎలాంటి అనుమతులు లేకుండా ఒక చోట నుండి మరో చోటకు తరలిస్తూ అక్రమార్జన చేస్తున్న అక్రమార్కులకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో ఆదివారం బైరపల్లి పరిసర ప్రాంతాల నుండి పట్టణం వైపు ఎలాంటి అనుమతులు లేకుండా... అంతేకాక ఇసుక తరలించే ట్రాక్టర్ ఇంజన్ కు కానీ ట్రాలీకి కానీ రిజిస్ట్రేషన్ నంబర్లు కూడా లేకుండా వెళుతున్న ఓ ఇసుక ట్రాక్టర్ ను సీజ్ చేసిన పోలీసులు స్టేషన్ కు తరలించారు. సోమవారం ఇసుక ట్రాక్టర్ ను రెవెన్యూ అధికారులకు అప్పగించనున్నట్లు తెలిపారు.

అన్యాయాన్ని ప్రశ్నిస్తే తండ్రి పైనే తప్పుడు కేసులా?

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పెళ్లయిన ఆరు నెలలకే అదనపు వరకట్నం కావాలంటూ వధువును అత్తారింటికి వారు ప్రతిరోజు వేధించారు ప్రశ్నించేందుకు ఆమె తండ్రిపై పోలీస్ స్టేషన్ తప్పుడు కేసు పెట్టడం ఎంత వరకు అన్యాయమని సత్యవేడు నియోజకవర్గ సీఐటీయూ డివిజన్ కార్యదర్శి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు దాసరి జనార్ధన్ మండిపడ్డారు ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రం అవిడిలోని మిట్టమలి గ్రామానికి చెందిన గోపాల్ కుమార్తె తిలకవతికి నారాయణవనం మండల సముదాయం గ్రామానికి చెందిన నాగరాజు కుమారుడు ఎన్ దినేష్ తో జూన్ 13 తారీకు 2022 సంవత్సరం పెరంబూర్ లోని రైల్వే మండపంలో వివాహం జరిగింది వివాహ సమయంలో అమ్మాయి తరపున 25 సవరాలు బంగారం అబ్బాయికి 3 సవరాలు బంగారం వేశారు పెళ్లయిన ఏడు నెలలకే భార్యాభర్తలు మధ్య చిన్నపాటి గొడవలు రావడంతో దీన్ని ఆసరా తీసుకొని అబ్బాయి తరపున తల్లి తిలకవతిని నిత్యం గొడవలతో అదనపు కట్నం తీసుకోరావాలని వేధించేవారు ఈ సమాచారాన్ని తిలకవతి తండ్రి అయిన గోపాల్ కి సమాచారం అందించింది కూతురుకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించడానికి సముదాయం రావడం జరిగిందన్నారు గ్రామ పెద్దలు సమక్షంలో సమావేశం పెట్టారన్నారు ఈ మీటింగ్ లో కూతురుకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నిస్తే సమయంలో అబ్బాయి తరపున బంధువులు వాగ్వాదానికి దిగడం అతని కొట్టి అతనిపైనే పోలీస్ స్టేషన్లో తప్పుడు కేసులు పెట్టించారంటే ఎంత దౌర్జన్యమని మండి పడ్డారు సముదాయం గ్రామానికి చెందిన అబ్బాయి తల్లిదండ్రులు రాజకీయ బలంతో తప్పుడు కేసులు పెట్టారని ఇది న్యాయం కాదన్నారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీలు పథకములో పనిచేస్తున్న నాగరాజ అతని భార్య పై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బంధువులు కోరుతున్నారు రైల్వే శాఖలో పనిచేస్తున్న తిలకవతి తండ్రి గోపాలకు అన్యాయం చేయాలని కోరారు న్యాయం జరగకపోతే ఆందోళన తప్పదని హెచ్చరించారు.

గాయపడిన వ్యక్తికి చేయూత

విశాలాంధ్ర-చిల్లకూరు: ప్రమాదవశాత్తు రాయి తలపై పడి తీవ్ర గాయాలపాలైన దొరవారిసత్రం మండలం, తనియాలి గ్రామానికి చెందిన మునిరాజా అనే వ్యక్తి కి రాజనేని రామానాయుడు ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు మరియు నిర్వాహకులైన రాజనేని శ్రీనివాసులు నాయుడు తమ స్వంత నిధులు 25 వేల రూపాయలను ట్రస్టు ప్రతినిధులు ద్వారా బాబు, భాస్కర్ ల ద్వారా అందచేసారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం

విశాలాంధ్ర - చంద్రగిరి: అకుతోట వీదికి చెందిన డి. ధనమ్మ (80) చుట్టు గుడిసె ఆదివారం రాత్రి సార్ట్ సర్కూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగి పూర్తిగా కాలిపోయింది. స్థానికులు మరియు ఫైర్ సిబ్బంది హుటాహుటిన మంటలు ఆర్పటంతో పెను ప్రమాదం తప్పింది అంటున్న స్థానికులు తెలిపారు. అయినప్పటికీ చుట్టు గుడెసె పూర్తిగా కాలిపోయింది నష్టం కలిగింది. ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ధనమ్మకు చెందిన ఇంటి సామాన్లు బట్టలు పూర్తిగా కాలిపోయాయి. ధనమ్మ నాలుగిళ్లలో పాచి పనులు చేసుకుంటూ ఒంటరిగా ఆ గుడిసెలో జీవనం సాగిస్తుందేది. ఆసరాగా ఉండిన గుడిసె కాలిపోవటంతో ధనమ్మ వీధిపాలైంది. ప్రభుత్వం స్పందించి ధనమ్మను ఆదుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

బహిరంగ సభ విజయానికి శంఖారావం

విశాలాంధ్ర - గుడిపాల: గుడిపాల మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయం, జీడి నెల్లూరు నియోజకవర్గంలో జాతీయ పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు గారు బహిరంగ సభకు జన సమీకరణకు చర్చిస్తున్న మాజీ మంత్రివర్యులు పరిసరత్నం సుబ్రహ్మణ్య నాయుడు, నాగరాజు, బాలసుబ్రమణ్యం, కిట్టు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు ఈ బహిరంగ సభలో ప్రజలందరూ పాల్గొని సభను విజయవంతం చేయవలసిందిగా కోరుకున్నారు.

వాలంటరీ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర శ్రీకాళహస్తి : పట్టణ సమీపంలోని విశాలాక్షి కాలనీలో నివాసముంటున్న రమణయ్యకు అనారోగ్యం కారణంగా హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. స్థానిక వాలంటర్ వెంకటేష్ ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ను హాస్పిటల్ కి వెళ్లి అందించడంతో స్థానిక ప్రజలు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

హాస్టల్ భవనాల నిర్మాణం వల్ల
విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేదు

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతిలోని ఎస్వి హై స్కూల్ క్రీడా మైదానంలో హాస్టల్ భవనాల నిర్మాణం వలన విద్యార్థులు, ఉద్యోగులు, స్థానికులు క్రీడలు ఆడటానికి ఎలాంటి ఇబ్బంది లేదని ఆదివారం టీటీడీ ఒక ప్రకటనలో తెలిపింది.ఎస్వి నాదస్వరం పాఠశాల మరియు సంగీత నృత్య కళాశాలలో విద్యనభ్యసిస్తున్న బాలుర విద్యార్థులకు మరింత మెరుగైన వసతి కల్పించాలని టీటీడీ రూ. 11 కోట్లతో రెండు హాస్టల్ భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఇందులో నిర్మిస్తున్న రెండు భవనాలు నాలుగు అంతస్తులతో దాదాపు 700 మంది విద్యార్థులకు అత్యాధునిక వసతులతో వసతి కల్పించనున్నారు. తద్వారా విద్యార్థులు తమ అభ్యసిస్తున్న కళలపై ఏకాగ్రత నిలిపి ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు.ఎస్వి హై స్కూల్ క్రీడా మైదానం మొత్తం విస్తీర్ణం 7.50 ఎకరాలు. ఇందులో బాలుర హాస్టల్ భవనాలకు 0.30 ఎకరాలు మాత్రమే టీటీడీ వినియోగిస్తోంది. మిగిలిన 7.20 ఎకరాలు యధావిధిగా విద్యార్థులు, ఉద్యోగులు, స్థానికులు క్రీడలు ఆడేందుకు వినియోగించుకుంటారు.కాగా, వాస్తవాలు ఇలా ఉండగా కొందరు వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా, కొన్ని మీడియా సంస్థలు టీటీడీపై లేనిపోని ఆరోపణలు చేస్తూ, సంస్థ ప్రతిష్టకు భంగం కలిగిస్తూ, భక్తుల మనోభావాలు దెబ్బతినేలా అవాస్తవాలను ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదుకావున భక్తులువాస్తవాలను గమనించవలసిందిగా టీటీడీ కోరుతోంది.

సుబ్రమణ్యంకు పులివర్తి నాని నివాళులు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గం చంద్రగిరి మండలం పరిధిలోని పనపాకం పంచాయతీ అరిగిలవారిపల్లి గ్రామానికి చెందిన సుబ్రమణ్యం మృతి చెందిన విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షులు చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని నాయకులతో కలిసి సుబ్రహ్మణ్యం పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అన్ని విధాల కుటుంబాన్ని ఆదుకుంటామని చెప్పారు. నాని వెంట తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాషా, స్థానికులు టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, వున్నారు.

బీసీల సభ జయప్రదం చేయండి
-వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర -ఏర్పేడు: శ్రీకాళహస్తి పట్టణంలోని శివం కళ్యాణ మండపంలో ఈ నెల 11వ తేదీ నిర్వహించనున్న బీసీల సభను జయప్రదం చేయాలని వైసీపీ నేత వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఏర్పేడు మండలం సరస్వతికండ్రిగలో ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గంలో బియ్యపు మధుసూదన్ రెడ్డి బీసీలకు అగ్ర తాంబూలం ఇస్తున్నారన్నారు. బీసీలకు రాజకీయ పదవులు ఇస్తున్నారని తెలిపారు. రాబోవు సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ ఆదరించి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. శివం కళ్యాణ మండపంలో నిర్వహించనున్న వన్నె రెడ్డి విజయభేరి సభకు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సరస్వతి కండ్రిగ సర్పంచ్ అయోధ్య, రత్నంరెడ్డి, కృష్ణారెడ్డి, యువత అధ్యక్షులు తపాలా దామోదర్ రెడ్డి, మల్లెంబాక ముని కృష్ణారెడ్డి, జగదీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమించుకున్న భూమిలోనే జగనన్న పట్టాలు పొందిన పేదలకు ఇళ్ల స్థలాలు

విశాలాంధ్ర - తిరుపతి : పంచాయతీలో ఆక్రమించుకున్న భూమిలోనే జగనన్న పట్టాలు పొందిన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించడం గురించి మనవి.జనవరి 26 తేది గణతంత్ర దినోత్సవం రోజు నుండి కరకంబాడి పంచాయతీలోని పేదలమైన మేము సర్వే నంబర్ 153/1 ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని తాత్కాలిక గుడిసెలు వేసుకొని ఉన్నాము. అంతకుముందే పలు దఫాలు రెవెన్యూ అధికారులకు, జిల్లా అధికారులకు మా మొర ఆలకించండి అని అర్జీలు సమర్పించడం జరిగినది. సరైన స్పందన లేని కారణంగా మేము ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ స్థలాన్ని పట్టాలు పొందిన వారికి ఉపయోగించడం కోసం ఇళ్ల స్థలాల పోరాట కమిటీగా ఏర్పడి ఈ భూమిలో గుడిసెలు వేసుకున్నాము. రేణిగుంట తాసిల్దార్ గారు మమ్మల్ని ఆ స్థలం నుండి ఖాళీ చేయమని తెలిపారు. ఫిబ్రవరి ఒకటో తేదీన తాసిల్దారు గారు ఇళ్ల స్థలాల పోరాట కమిటీ మధ్య చర్చలు జరిగాయి. జగనన్న పట్టాలు ఉన్నవారి నుండి ఇతర అర్హుల నుండి అర్జీలు స్వీకరిస్తామని, ఆక్రమణదారుడైన సిద్దుల రవి పై కేసు నమోదు చేస్తామని, భూమి ఆక్రమణకు ఉపయోగించిన హిటాచిని సీజ్ చేస్తామని తెలిపారు. అయితే గతంలో మండలంలో పలు ప్రభుత్వ స్థలాలలో ఇళ్ల స్థలాలు పోరాట కమిటీ గుడిసెలు వేసిన సందర్భంగా ఖాళీ చేస్తే ఆ భూములను తిరిగి ఆక్రమణదారులు బోగస్ పట్టాలు తయారుచేసి ఆక్రమించుకొని అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు. రేణిగుంట ఎమ్మార్వో ఆఫీస్ పక్కనే ఉన్న స్థలంలో ఇది జరిగింది. ఎలా అనేక పంచాయతీల్లో జరిగినవి .అందువలన జిల్లా కలెక్టర్ , జిల్లా రెవెన్యూ అధికారి, తాసిల్దారు సమస్య యొక్క తీవ్రతను, పేదల యొక్క ఆవేదనను అర్థం చేసుకొని మమ్మల్ని స్థలాల నుండి ఖాళీ చేయించడం కాకుండా మాకు ఇదే స్థలములో చదును చేసి పట్టాలు కేటాయించాలని కోరుతున్నాము. ఇది సాధ్యం కాని పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ స్థలం ఎక్కడ ఉందో గుర్తించి అక్కడ ప్లాట్లు వేసి అర్హులైన వారికి కేటాయిస్తే మేము తప్పక ఈ స్థలాన్ని ఖాళీ చేస్తాము. ఈ విషయం ఇరువురి మధ్య రాతపూర్వకమైన ఒప్పందానికి రావడం వల్ల పేదల్లో నమ్మకం ఏర్పడి శాంతియుతంగా కార్యక్రమం జరుగుతుంది. ఈ విషయంపై తమరు ఆలోచించి తగు నిర్ణయం తెలియజేయవలసిందిగా మనవి చేశారు.

కుంభాభిషేక పనులను పరిశీలించిన మంత్రి

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ : ఫిబ్రవరి 2 నుంచి 11 వరకు అంగరంగ వైభవంగా కుంభాభిషేక మహోత్సవాలు నిర్వహించడానికి ఏర్పాట్లు వారంరోజుల పాటు సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఆలయం ఆవరణతో బాటు పట్టణమంతా నిర్వహించడానికి సర్వం సిద్ధం రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రి వర్యులు ఆర్.కె.రోజా నగరి మండలంలోని టి.ఆర్ కండ్రిగ గ్రామంలోని నేత్ర ప్రదాయని క్షేత్రమైన శ్రీ శ్రీ శ్రీ దేశమ్మ దేవస్థానం ఆలయ పునరుద్ధరణ, జీర్ణోద్ధారణ రజిత అష్టబంధన కుంభాభిషేక మహోత్సవం పనులను ఆదివారం పర్యవేక్షించారు శ్రీ దేశమ్మ దేవస్థానం ఆలయంలో ఫిబ్రవరి నెల 5వ తేదీ నుంచి 11 వతేది వరకు కుంభాభిషేక మహోత్సవం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో దేశమ్మ దేవస్థానం ఆలయ కుంభాభిషేక మహోత్సవ పనులను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆలయ అధికారులను మంత్రి ఆదేశించారు. ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధతో నిధులు రాబట్టి సర్వాంగ సుందరంగా, సకల వసతులతో ఆలయాన్ని పునః నిర్మించడానికి కృషిచేసిన మంత్రికి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు మంత్రి ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు పూర్ణ కుంభ స్వాగతం పలికి, అమ్మవారి దర్శనానంతరం ప్రసాదాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ , ఆలయ అధికారులు ప్రజా ప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రా కదలిరా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు : ఈనెల 6 న రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గంగాధర నెల్లూరు మండలంలోని రామానాయుడు పల్లి వద్ద నిర్వహించనున్న రా కదలిరా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదివారం నాడు మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఆయన ఆదివారం నాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను అక్రమాలను ప్రజలకు తెలియజేయడానికి ఈ జగన్మోహన్ రెడ్డి చెర నుండి ఈ రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి యువత భవిష్యత్తు అభివృద్ధి కోసం ప్రజానీకం తరలి రావాలని రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ఈ రాష్ట్రం నుంచి పారదోలాలని అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-పలమనేరు : బెంగళూరు చెన్నై ఎక్స్ ప్రెస్ హైవే నిర్మాణ పనుల్లో భాగంగా 220 కేవీ పలమనేరు-మహాదేవమంగళం-1 -2 విద్యుత్ లైన్ల రోడ్డు క్రాసింగ్ పనుల వల్ల ఈ నెల 4 నుంచి 7 వ తేదీ వరకు ఎప్పుడైనా కొద్దిసేపు పలమనేరు, కుప్పం, శాంతిపురం పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పలమనేరు ఏడీఈ చిన్నబ్బ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

శివయ్యను దర్శించుకున్న బిజెపి జాతీయ నాయకులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని ఆదివారం దర్శించుకున్నారు. శ్రీకాళహస్తీశ్వర వాయు లింగేశ్వర వారి వారి దర్శనార్థం శ్రీకాళహస్తికి విచ్చేసిన భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల కో ఇన్‌ఛార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డికి బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్ బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం కల్పించి, తీర్థ ప్రసాదాలను, స్వామి అమ్మవార్ల జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సజ్జా హరీష్, చందు రాయల్, చైతన్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

అన్నంబాక లో తెలుగుదేశం ప్రచారం

విశాలాంధ్ర-చిల్లకూరు: అన్నంబాక గ్రామంలో తెలుగు దేశం మండల అధ్యక్షుడు ఉచ్చూరు వెంకటేశ్వర్ల రెడ్డి ఆధ్వర్యంలో భవిష్యత్ కు గ్యారెంటీ , బాబుష్యూరిటీ పథకం ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని , చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి అయ్యేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గూడూరు టిడిపి ఇంఛార్జిపాశం సునీల్ కుమార్ సూచనలతో పనిచేస్తున్నామన్నారు.సత్యవేడు టిడిపి ఇన్చార్జి విషయంలో చిచ్చు పెట్టడం మానుకోవాలన్నారు.

రాష్ట్ర అధికార ప్రతినిధిగా మారుసాని గోవర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర-కార్వేటినగరం :కార్వేటి నగరం మండలం ఆర్ కె వి బి పేట గ్రామానికి చెందిన మారుసాని గోవర్ధన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యతలు అప్పగించడంతో కార్వేటినగరం మండల అధ్యక్షుడు దినకరప్రసాద్ ఆధ్వర్యంలో కోనేరు వద్ద జరిగిన కార్యక్రమంలో స్థానిక నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం కట్టుబాట్లకు కట్టుబడి ఉంటానని తెలిపారు ఈ అనంతరం తన పదవికి కృషి చేసిన జిల్లా రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు గౌతం, స్టేట్ కిసాన్ సెల్ అధికార ప్రతినిధి బండ్ల సుబ్బరాయులు, జిల్లా సెక్రటరీ నాదముని ,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పలువురు పోలీసు అధికారులు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర -చిత్తూరు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఇతర జిల్లా నుంచి బదిలీపై చిత్తూరు జిల్లాకు వచ్చిన పోలీసు అధికారులు ఆదివారం పదవి బాధ్యతలను స్వీకరించారు. విశాఖపట్నంలో ట్రాఫిక్ డిసిపి గా ఉన్న ఆరీఫుల్లా సాధారణ బదిలీల భాగంగా చిత్తూరు అదనపు ఎస్పీగా నియమితులయ్యారు. ఆదివారం తన కార్యాలయంలో ఏఎస్పీగా పదవి బాధ్యతను స్వీకరించారు. నాయుడుపేట డిఎస్పీగా ఉన్న రాజగోపాల్ రెడ్డి చిత్తూరు అర్బన్ డిఎస్పీగా ఆదివారం బాధ్యతలను స్వీకరించారు. వీరు ఇరువురు గతంలో చిత్తూరు జిల్లాలో పలు హోదాల్లో విధులు నిర్వహించిన వారు కావడం గమనార్హం.

15 ఏళ్లుఎమ్మెల్యేగా ఉన్నా అభివృద్ధి కనబడలేదు: చల్లా రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు:-బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పార్టీ నేతలు కార్యకర్తలతో కలిసి టిడిపి ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి పట్టణ పరిధిలో హనుమంతరాయ దిన్నే బీడీ కాలనీ ప్రకాశం కాలనీ రామ్ నగర్ ప్రాంతాల్లో ఆయన పర్యటిస్తూ ఇంటింటా తిరుగుతూ బాబు షూరిటీ భవిష్యత్తు గారెంటీ ఉండాలంటే ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని కోరడం జరిగింది ప్రతి మహిళ టిడిపికి ఓటు వేస్తే మహాశక్తి పేరుతో పథకాలు అందుతాయని సూచించడం జరిగింది ఈ ప్రాంతాలలో పలువురు వైసీపీ నుండి టిడిపిలోకి చేరడం జరిగింది వారందరినీ పార్టీలో ఆహ్వానిస్తూ పార్టీ కండువా కప్పి పార్టీ గెలుపు కోసం పనిచేయాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్ర మంత్రిగా ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 15 సంవత్సరాల పాటు పుంగనూరు నియోజకవర్గంలో శాసనసభ్యులుగా ఉండడం జరిగిందని ఏ ప్రాంతంలో తిరిగిన ఎక్కడా గానీ ఎటువంటి అభివృద్ధి కనపడలేదన్నారు. మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి వాలంటీర్లతో సమావేశమై వైయస్సార్ పార్టీని గెలిపించాలని దాని కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. అటువంటి అధికారులను ఎన్నికల అధికారులు వేరే ప్రాంతాలకు బదిలి చేపట్టాలని డిమాండ్ చేశారు. అంతేగాక ఎన్నికల విధులు నిర్వహించడం కోసం గత ఎన్నికల్లో తాసిల్దార్‌గా పనిచేసిన సుబ్రహ్మణ్యం రెడ్డిని మరల ఏరికోరి మంత్రి ఆదేశాలతో పుంగనూరుకు వేసుకోవడం జరిగిందన్నారు. అటువంటి అధికారులను రీబాక్ చేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారి కోరుతున్నామన్నారు. అధికారుల బదిలీలపై ఎటువంటి చర్యలు చేపట్టకపోతే జాతీయ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు న్యాయస్థానాల ద్వారా పోరాటం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం సమన్వయకర్త చిన్న రాయల్ టిడిపి రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఆసూరి బాలాజీ రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు రాజంపేట మైనార్టీ టిడిపి ఉపాధ్యక్షుడు సద్దాం హుస్సేన్ మైనార్టీ యువ నాయకులు సయ్యద్ సుహేల్ భాష సివి రెడ్డి పోలీస్ గిరి గాజుల రమణ మాజీ కౌన్సిలర్ దేశాది ప్రకాష్ ఐ టి డి పి కుమార్ రామయ్య మునిరాజా రామకృష్ణ నూరుల్లా పట్టణ జనసేన అధ్యక్షులు నరేష్ రాయల్ రూరల్ అధ్యక్షులు విరుపాక్షి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి చంద్రబాబు ఆధ్వర్యంలో వరదయ్యపాలెం లో భవన నిర్మాణ కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు అంబాకం చిన్ని రాజ్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు అనేక పోరాటాల నిర్వహించతే 2005వ సంవత్సరములో భావన నిర్మాణ మరియు ఇతర రంగాల కార్మికులకు సంక్షేమ బోర్డు ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం దాన్ని నిర్వీర్యం చేయడమే కాకుండా 1450 కోట్లు సంక్షేమ నిధులు 1300 కోట్లను దారిమళ్లించిందని తద్వారా భవనిర్మాణ కార్మికులకు అందవలసిన ప్రమాద బీమా పెళ్లి ప్రసూతి తదితర సంక్షేమ కార్యక్రమాలు కార్మికులకు అందకుండా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో భావన నిర్మాణ కార్మికుల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కోటేశ్వరరావు(కోటి మేస్త్రి) ఏఐటీయూసీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు చంద్ర సుబ్రహ్మణ్యం యూసుఫ్ బాయ్ భాష భావన నిర్మాణ సంఘ నాయకులు పాల్గొన్నారు.

మీ ముందుకు వసున్నా ఆశీర్వదించండి:అభినయ్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక ఎం.ఆర్ పల్లి యస్వి నగర్ లో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొనడం జరిగింది.గత 40 ఏళ్లలో ఎన్నడూ చూడని అభివృద్ధిని మీరు చూస్తున్నారు.కేవలం ఈ రెండున్నర సంత్సరాల కాలంలోనే 18 మాస్టర్ ప్లాన్ రోడ్లు, 5 ఫ్రీలెఫ్ట్ లు, 7స్లిప్వే రోడ్లు నిర్మించి నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దాం. నగరంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. నగరానికి ఐటీ పరిశ్రమలు తీసుకొచే బాధ్యత కూడా తీసుకున్నామన్నారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేసి నగరాన్ని క్రైమ్ ఫ్రీ సిటీగా మారసామన్నారు. వచ్చే 5 సంత్సరాలలో తిరుపతిని మహానగరంలా తీర్చిదిద్ది మెట్రో సిటీ లతో పోటీ పడేలా చేస్తానని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి గా మీ ముందుకు వస్తున్న నన్ను ఆశీర్వదించండన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏర్పేడు మండలం నచ్చనేరికి చెందిన పలువురు ఆదివారం వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. శ్రీకాళహస్తి మండలం ఊరందూరులో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సమక్షంలో వీరు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. రాబొయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో బొజ్జల రిషితారెడ్డి, ధనుంజయులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కన్నయ్యకు పులివర్తి నాని నివాళి

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలం ఇరంగారిపల్లి గ్రామపంచాయతీ అడుసుపల్లికి చెందిన కన్నయ్యకు చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పులివర్తి నాని నివాళు లర్పించారు. ఆదివారం కన్నయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న పులివర్తి నాని అడుసుపల్లి లోని వారి నివాసానికి వెళ్లి కన్నయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కౌలు రైతులకు అండగా ఉంటాం

-వినుత కోటా

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జనసేన-టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేస్తే కౌలు రైతులకు అండగా ఉంటామని జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా చెప్పారు. 'జనసేన విజయయాత్ర- ఏపీ నీడ్స్ పవన్ కల్యాణ్' కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆమె శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు గ్రామంలో పర్యటించారు. జనసేన పార్టీ శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముచ్చివోలుకు వచ్చిన వినుతకు స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదిం చాలని తద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. కౌలు రైతులు చితికి పోతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన కౌలు రైతుకు ఎలాంటి సహకారం అందలేదన్నారు. పండించిన పంటకు గిట్టబాటు ధరలు లేక ఇబ్బంది పడుతున్నట్టు ఆమె తెలిపారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కవిత, వెంకట సుబ్బయ్య , భరత్ కుమార్, పట్టణ అధ్యక్షుడు తోట గణేష్ , ఐటీ కో-ఆర్డినేటర్ కావలి శివకుమార్ , ఏర్పేడు మండల అధ్యక్షులు కిరణ్ కుమార్ , తొట్టంబేడు మండల అధ్యక్షులు పేట చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో శ్రీ వేంకటేశ్వర ధార్మిక సదస్సు

విశాలాంధ్ర - తిరుపతి : టీటీడీ నిర్వహిస్తున్న ధర్మ కార్యక్రమాలు చాలా బాగున్నాయి. ఉత్తర దేశం లోని ప్రాచీన ఆలయాల్లో కూడా ధార్మిక ప్రచారం జరగాలి. భక్తులు తిలక ధారణ చేయడం ద్వారా హైందవ ధర్మ వ్యాప్తికి కృషి చేయాలి. టీటీడీ సహకారంతో ఎన్నో సేవా, ధార్మిక కార్యక్రమాలు అమలవుతున్నాయి. టీటీడీ చైర్మన్ శ్రీకరుణాకర్ రెడ్డి, ఈవో ధర్మారెడ్డి ధర్మ ప్రచార విస్తృతికి మరింత కృషి చేసి క్రింది స్థాయికి తీసుకు వెళ్లాల్సి ఉంది. తిరుపతి లో కరుణాకర్ రెడ్డి మంచి రోడ్ నిర్మాణం చేసిశ్రీ శ్రీశ్రీ చంద్రశేఖర సరస్వతి మార్గంగా నామకరణం చేశారని ప్రశంసించారు. మతాంతీకరణ చెందిన హిందువులను తిరిగి సనాతన హిందూ ధర్మం వైపు తీసుకుని రావడానికి ఘర్ వాపసీ (మళ్ళీ మన ధర్మం లోకి రావడం) కోసం ప్రోత్సాహం అందించాలి. చైర్మన్ కరుణాకర రెడ్డి, ఈవో ధర్మారెడ్డి నేతృత్వంలో టీటీడీ పెద్ద ఎత్తున హిందూ ధర్మ ప్రచార కార్యక్రమాలు చేస్తూఉండటం అభినందనీయం.

మత్తు పదార్థాలను నిషేధించండి

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా బడి సుధా యాదవ్‌భారీ ర్యాలీ

విశాలాంధ్ర - చంద్రగిరి: మత్తు పదార్థాలను నిషేధిద్దాం ప్రాణాలను కాపాడుకుందాం అనే నినాదంతో రాష్ట్ర ఓబిసి ఫోరం కన్వీనర్ బడి సుధా యాదవ్ చంద్రగిరిలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మత్తు పదార్థాలు వాడకం పై ఆయన అవగాహన ర్యాలీ నిర్వహించారు. చంద్రగిరిలో సుమారు 10 వేల మందితో శ్రీ ఉగ్రప్రత్యంగిర ఆలయం నుంచి టవర్ క్లాక్ వరకు సాగిన ఈ ర్యాలీ అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో గంజాయి వాడకాల్లో ఆంధ్రప్రదేశ్ ముందుంటే ఆంధ్రప్రదేశ్ లో గంజాయి అమ్మకాల్లో చంద్రగిరి ముందుంది అన్నారు.పిల్లలు కూడా గంజాయి అమ్ముతుండటం నిజంగా బాధాకరం అన్నారు. స్థానిక శాసనసభ్యులు చెవిరెడ్డి మాట్లాడితే పోస్టర్లు, బ్యానర్లు రహిత నియోజకవర్గం అంటాడు నిజంగా ప్రజల పట్ల ప్రేమ ఉంటే గంజాయి రహిత నియోజకవర్గం చేయాలని డిమాండ్ చేశారు.నియోజకవర్గంలో ఇంత జరుగుతున్నా ఒక్క కేసు అయినా నమోదు చేశారా అని నిలదీసారు. గంజాయి మత్తులో పట్టపగలు షాపుల్లో దూరి కొట్టడం, అడ్డువచ్చిన వారిని చితకబాదడం లాంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయని తిరుచానూరు కేంద్రంగా సప్లై అవుతున్న గంజాయి పచ్చని పల్లెలో కూడా విచ్చలవిడిగా అమ్ముతున్నారని తెలిపారు. ఇంతకు ముందు ప్యాకెట్ లో అమ్మేవారు ఇప్పుడు ఏకంగా గంజాయి సిగరెట్లు, గంజాయి చాక్లెట్లు అమ్ముతూ విద్యార్థులు యువత జీవితాలతో ఆడుకోవడం మంచింది కాదన్నారు. తాను 21 సంవత్సరాలుగా గల్లా అరుణ కుమారి శిష్యుడుగా కొనసాగుతూ గల్లా కుటుంబానికి అనుచరుడుగా ఉంటున్నానన్నారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎన్ని కుయుక్తులుకు పాల్పడినా తిరుపతి రూరల్ మండలం పుదిపట్లలో అత్యధిక మెజారిటీతో సర్పంచ్ గా గెలుపొందానన్నారు. నా పంచాయతీయే కాకుండా చంద్రగిరి నియోజకవర్గానికి సేవ చేయాలన్న తపనతో ఒక బీసీ సామాజిక వర్గ నాయకుడిగా తెలుగుదేశం పార్టీ అధిష్టానం నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. లక్ష 35 వేల బీసీ ఓట్లు ఉన్న చంద్రగిరి నియోజకవర్గంలో అన్ని కులాల వారితో మమేకమై ప్రజలందరి సహకారంతో అత్యధిక మెజారిటీతో గెలిచి బాబు, లోకేష్ కి చంద్రగిరి నియోజకవర్గాన్ని కానుకగా ఇస్తామని తెలిపారు.

హిందూ ఉపాధ్యాయ సమితి జిల్లా నూతన కార్యవర్గం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: హిందూ ఉపాధ్యాయ సమితి తిరుపతి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నకున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని వివేకానంద హైస్కూల్ లో హిందూ ఉపాధ్యాయ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదూరు శంకరరెడ్డి అధ్యక్షతన ఈ ఎన్నిక ప్రక్రియ జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ అధ్యక్షులు మహేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. హిందూ ఉపాధ్యాయ సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ పరిరక్షణ విభాగం అధ్యక్షులుగా ఎం సుబ్రహ్మణ్యంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తిరుపతి జిల్లా గౌరవాధ్యక్షులుగా ఎం.బాలాజీ ప్రసాద్, అధ్యక్షులుగా నూతలపాటి శేషగిరి రావు శర్మ, ప్రధాన కార్యదర్శిగా ఎం. పురుషోత్తం, ఉపాధ్యక్షులుగా మస్తానమ్మను ఎన్నుకున్నారు. అనంతరం హిందూ ఉపాధ్యాయ సమితి నాయకులు కత్తి పద్మారావు పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. హిందూ ధర్మంపై నీచంగా మాట్లాడిన కత్తి పద్మారావుపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

హిందూ ధర్మంలోకి ఇతర మతస్తులకు స్వాగతం

- టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : మానవులు ధర్మబద్ధంగా జీవించాలని తెలిపే హిందూ సనాతన ధర్మం ప్రపంచంలోనే అతి ప్రాచీనమైన మత విశ్వాసమని, ఈ ధర్మాన్ని ఆచరించేందుకు తమకు తాముగా, స్వచ్ఛందంగా ముందుకు వచ్చే ఇతర మతాలకు చెందిన వారిని స్వాగతిస్తున్నామని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి తెలిపారు.ఆదివారం ఉదయం జరిగిన ధార్మిక సదస్సులో ఛైర్మన్ మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మాన్ని వ్యాప్తి చేయడంలో భాగంగా హిందూ ధర్మం పట్ల అపారమైన గౌరవం, విశ్వాసం గల ఇతర మతాల వారిని ఆహ్వానించేందుకు తిరుమలలో తగిన ఏర్పాట్లు చేయాలని టీటీడీ యోచిస్తున్నట్లు చెప్పారు. ్ద హిందూ ఆచారాలు, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలపై శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. ధార్మిక సదస్సులో పాల్గొన్న పీఠాధిపతులందరూ ఈ విషయాలను అభినందించారు.

మాజీ ఎమ్మెల్యే సతీమణికి నోబెల్ వరల్డ్ రికార్డులో చోటు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ సతీమణి సంధ్యారాణి నోబెల్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించు కున్నారు. హైదరాబాద్ నగరా నికి చెందిన వసంత యోగా అకాడమీ ఆధ్వర్యంలో గత నవంబర్ నెలలో ఆన్లైన్ పోటీలు నిర్వహించారు. సంధ్యా రాణి సూర్య నమస్కారాలు విభాగంలో నోబెల్ రికార్డు సృష్టించినట్లు ఆదివారం నవసంత యోగా అకాడమీ నిర్వాహకురాలు వసంతలక్ష్మి తెలిపారు.

రోగులకు పండ్లు, పేదలకు బిరియానీ పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : వైసీపీ నాయకులు, సుహానా కంప్యూటర్స్ అధినేత హాషిం జన్మదిన వేడుకల సందర్భంగా ఆదివారం ఏరియా ఆస్పత్రిలోని రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. అలాగే టవర్ క్లాక్ సెంటర్లో వెయ్యి మంది నిరుపేదలకు బిరియానీ, పండ్లు పంపిణీ చేశారు. అంతకుముందు స్వచ్ఛాంధ్ర ఛైర్ పర్సన్ నివాసంలో పొనకా దేవసేనమ్మ చేతులమీదుగా భారీ కేక్ కట్ చేశారు. ఆయా కార్యక్రమాలలో కోదండరామయ్య, ముని, అహ్మద్ బాష, కబీర్, జలీల్, అల్తాఫ్ పాల్గొన్నారు.

మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అజీజ్ ఖాన్

ఓవిశాలాంధ్ర - గూడూరు : వైసీపీ తిరుపతి జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శిగా పఠాన్ అజీజ్ ఖాన్ను ఎంపిక చేశారు. ఆ మేరకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను వైసీపీ అధిష్ఠానం ప్రకటించింది. గూడూరుకు చెందిన పఠాన్ అజీజ్ ఖాన్ తిరుపతి జిల్లా మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎంపి కయ్యారు. ఈ సందర్భంగా ఆయన గూడూరులో స్థానిక విలేక రులతో మాట్లాడారు. జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శిగా ఎంపికవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మైనారిటీల సమ స్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డికి, అవకాశం కల్పించిన డిప్యూటీ సీఎం, మైనారిటీ శాఖా మంత్రి అంజాద్ బాష, వైసీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖాదర్ బాష, ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్, వైసీపీనాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ముఠా వర్కర్స్ తో ఏఐటీయూసీ సమావేశం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని ఎస్ఎంజీ స్కూల్ ఆవరణంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ముఠా వర్కర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్ ప్రభాకర్ మాట్లాడుతూ 40 ఏళ్లుగా ముఠా వర్కర్స్ యూనియన్ గూడూరులో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హక్కుల కోసం పోరాడుతున్నారని తెలిపారు. యూనియన్ ను మరింత బలోపేతం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో నాయ కులు జీ. శశికుమార్, ఎంబేటి చంద్రయ్య, నారాయణ, కృష్ణ, పెంచలయ్యతదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ యువ కేంద్రం నెల్లూరు జిల్లా సలహా మండలి సభ్యుడుగా శ్రీనివాస్ యాదవ్

విశాలాంధ్ర - గూడూరు : నెహ్రూ యువ కేంద్రం నెల్లూరు జిల్లా సలహా మండలి సభ్యులుగా గూడూరు పట్టణానికి చెందిన గుమ్మడి శ్రీనివాస్ యాదవ్ నియమిస్తూ నెహ్రూ యువ కేంద్రం డైరెక్టర్ నితీష్ కుమార్ మిశ్రా ఉత్తర్వులు జారీ చేశారు. గూడూరులో యువ మోర్చాలో కీలకంగా ఉన్న శ్రీనివాస్ యాదవ్ సేవలు గుర్తిస్తూ నామినేటెడ్ పోస్టివ్వడంపై సన్నిహితులు అభినందనలు తెలిపారు.

మారుమూల గ్రామాలకు ధర్మప్రచారాన్ని వ్యాప్తి చేయాలి

ధార్మిక సదస్సులో వర్చువల్ గా స్వామీజీల అనుగ్రహ భాషణం



విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: మారుమూల గ్రామాలకు ధర్మప్రచారాన్ని వ్యాప్తి చేయాలని, ఘర్ వాపసి లాంటి కార్యక్రమాల ద్వారా మతం మారిన వారిని తిరిగి ఆహ్వానించాలని పలువురు స్వామీజీలు అనుగ్రహ భాషణం చేశారు. తిరుమల ఆస్థాన మండపంలో జరుగుతున్న ధార్మిక సదస్సులో రెండో రోజైన ఆదివారం మధ్యాహ్నం పలువురు స్వామీజీలు వర్చువల్గా పాల్గొన్నారు. రవిశంకర్ గురూజీ, బెంగళూరు. సనాతన ధర్మ వ్యాప్తికి తిరుమల తిరుపతి దేవస్థానం విశేషంగా కృషి చేస్తోంది. అందుకుగాను బోర్డు అధ్యక్షులకు, ఈవోకు ధన్యవాదాలు. యువతను ధర్మం వైపు నడిపించాల్సిన సమయం ఆసన్నమైంది. ధర్మ పరిరక్షణలో యువత ప్రాధాన్యత ఎంతో ఉంది. గ్రామాలలో పూజారులకు వైదిక పూజా కార్యక్రమాల విషయంలో శిక్షణ ఇవ్వవలసిన ఆవశ్యకత ఉంది. పట్టణాలు, గ్రామీణ, మారు మూల ప్రాంతాల్లో జానపద గీతాలు, యక్షగానం, భజనలు, కీర్తనల ద్వారా విస్తృతంగా ధర్మప్రచారం జరిగేలా తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు తీసు కోవాలి. అన్నమయ్య కీర్తనలు, భక్తి గీతాలాపన ద్వారా నాస్తికులు ఆస్తికులుగా మారడానికి అవకాశం ఏర్పడుతుంది.శ్రీ విద్యాశంకర భారతి స్వామి, పుష్పగిరి మఠం, కడప జిల్లా.యజ్ఞాలు, పూజా కార్యక్రమాలు, ఆలయాలు పెరుగుతు న్నాయి. సంప్రదాయాల పరిరక్షణ కోసం అందరూ పని చేయాలి. టీటీడీ అద్భు తమైన ధార్మిక కార్యక్రమాలను చేపడుతోంది. ఈ విషయంలో ఛైర్మన్ కరుణాకరరెడ్డి, ఈవో ధర్మారెడ్డి కృషి చాలా ఉంది. ధార్మిక సదస్సులో తీసుకున్న నిర్ణయాలు అమలుపరచాలి. శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ, కంచి కామకోటి పీఠం.టీటీడీ నిర్వహిస్తున్న ధర్మ కార్యక్రమాలు చాలా బాగున్నాయి. ఉత్తర దేశంలోని ప్రాచీన ఆలయాల్లో కూడా ధార్మిక ప్రచారం జరగాలి. భక్తులు తిలకధారణ చేయడం ద్వారా హైందవ ధర్మ వ్యాప్తికి కృషి చేయాలి. టీటీడీ సహకారంతో ఎన్నో సేవా, ధార్మిక కార్యక్రమాలు అమలవుతున్నాయి. టీటీడీ ఛైర్మన్ కరుణాకరరెడ్డి, ఈవో ధర్మారెడ్డి ధర్మ ప్రచార విస్తృతికి మరింత కృషి చేసి గ్రామస్థాయి నుండి పైస్థాయికి తీసుకు వెళ్లాల్సి ఉంది. తిరుపతిలో కరుణాకర రెడ్డి మంచి రోడ్ నిర్మాణం చేసి చంద్రశేఖర సరస్వతి మార్గంగా నామకరణం చేయడం ప్రశంసనీయం. మతాంతీకరణ చెందిన హిందువులను తిరిగి సనాతన హిందూ ధర్మం వైపు తీసుకురావడానికి ఘర్ వాపసీని (మళ్లీ మన ధర్మంలోకి రావడం) ప్రోత్సహించాలి. ఛైర్మన్, ఈవో నేతృత్వంలో టీటీడీ పెద్ద ఎత్తున హిందూ ధర్మ ప్రచార కార్యక్రమాలు చేస్తుండడం అభినందనీయం. సత్యాత్మ తీర్థ స్వామీజీ, ఉత్తరాది మఠం, బెంగళూరు.వేద రక్షణ చేస్తే ధర్మ పరరక్షణ జరుగుతుంది. గోశాల, ఆయుర్వేద, వేద పాఠశాల వంటి ఎన్నో సంస్థలను టీటీడీ నిర్వహిస్తోంది. సనాతన, హిందూ ధర్మ ప్రచారాన్ని విశేషంగా పెంచాలి. ఇందుకోసం పీఠాధి పతుల సహకారం తీసుకోవాలి. ఆలయాల నిర్మాణం, భజన మండళ్ల ఏర్పాటు ద్వారా మతాంతీకరణను అడ్డుకోవాలి. ఆధ్యాత్మిక పుస్తకాలు, స్వామి వారి ఫోటో లు పంపిణీ చేయాలి. పండుగలు, సంప్రదాయాల గురించి పిల్లలకు పరిచయం చేయాలి. శిల్పాలు, ఇతిహాసాలపై ప్రచారం జరగాలి.శ్రీవన్ శఠగోప శ్రీరంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి, అహోబిల మఠంవేదాల్లో పేర్కొన్న విషయాలను ప్రచారం చేయాలి. వేదాల్ని రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయి. వేద పారాయణానికి ప్రాధాన్యత ఇవ్వాలి. అదేవిధంగా వేద పండితులను ప్రోత్సహించాలి. టీటీడీ ఛైర్మన్ కరుణాకర రెడ్డి, ఈవో ధర్మారెడ్డి హిందూ ధర్మ పరిరక్షణకు ఎంతో కృషి చేస్తున్నారు. విజయదత్తానంద స్వామీజీ, ఉత్తరాధికారి, దత్త పీఠం, మైసూరు. వేంకటేశ్వరస్వామివారు ధర్మ స్థాపన కోసమే తిరుమలలో వెలిశారు. వేద శాస్త్ర సంరక్షణ చాలా అవసరం. గోవిందకోటి రాసిన భక్తులకు స్వామివారి దర్శనం ఆలోచన చాలా మంచిది. యువతీ యువకులకు ధార్మిక అంశాల్ని వేర్వేరు కార్యక్రమాల ద్వారా చేరవేయాలి. దేశ వ్యాప్తంగా 5 కోట్ల గీతా పుస్తక ప్రసాద పంపిణీ జరగాలి. సామాన్య జనంలోకి ధార్మిక కార్యక్రమాలను తీసుకెళ్లాలి. సంభావన అర్చకులకు జీతాలు పెంచుతూ టీటీడీ పాలక మండలి నిర్ణయం తీసుకోవడం చాలా మంచి విషయం. ఈశప్రియ తీర్థ స్వామీజీ, అదమారు మఠం, ఉడుపిహిందువులు వేదాలు, ఉపనిషత్తులకు సంబంధించిన జ్ఞానాన్ని పెంచుకోవాలి. ప్రతి ఒక్కరికీ విద్య మహత్యం గురించి తెలియపరచాలి. జ్ఞాన సంపదలను పెంచుకోవాలి. తిరుమల తిరుపతి దేవస్థానం లాంటి పెద్ద సంస్థ గ్రామాల్లోని పురాతన ఆలయాలను అభివృద్ధి చేయాలి. ఇంటింటికీ సనాతన సంప్రదాయాల గురించి తెలియపరచాలి. వేదాలు తెలిసిన వాళ్లను ప్రోత్స హించాలి. అలాగే గో సంరక్షణ, ప్లాస్టిక్ నిషేధాన్ని ప్రోత్సహించాలి. ప్రతి ఒక్కరికీ జ్ఞాన సంపద పెంచాలి. భగవంతుని అనుగ్రహం ప్రతి ఇంటికీ చేరేలా కార్యక్రమాన్ని పాలకమండలి అధ్యక్షులు, ఈవో చేపట్టాలి. ఇంతటి మహత్ కార్యాన్ని చేపడుతున్న ఛైర్మన్, ఈవోకు ధన్యవాదాలు. సుగుణేంద్రతీర్థ స్వామీజీ, పుత్తిగె మఠం, ఉడిపి.తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు మంచి కార్యాన్ని చేపట్టారు. ఇతిహాస పురాణాలు యువత సన్మార్గంలో పయనిం చడానికి సహాయపడతాయి. మహాభారత, రామాయణం లాంటి ఎన్నో పుస్తకాలు యువతకు మార్గదర్శనం. పిల్లలకు ఇతిహాస పురాణాలను పరిచయం చేయాలి. ఈ విషయాలను టీటీడీ కార్యరూపంలోకి తీసుకొస్తుందని ఆశిస్తున్నాను. విద్యాధీశ తీర్థ స్వామీజీ, ఉత్తరాది మఠం, ఉడిపి.పాఠశాల విద్యార్థులకు ధర్మాన్ని బోధించే విధంగా పాఠ్యాంశాలు ఉండాలి. యోగ సాధన విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ఉపయోగపడుతుంది. సంస్కృత భాష ద్వారా హిందూ సనాతన ధర్మ వ్యాప్తి పెరుగుతుంది. సంస్కృతాన్ని అందరికీ నేర్పాలి. సనాతన ధర్మ పరిరక్షణలో తిరుమల తిరుపతి దేవస్థానం విశేషంగా కృషి చేస్తోంది. విదుశేఖర భారతీ తీర్థ స్వామీజీ, శృంగేరీ పీఠం ఉత్తరాధికారి.ధార్మిక చింతన కోసం తిరుమల పుణ్యక్షేత్రంలో ధార్మిక సదస్సు నిర్వహించడం సంతోషకరం. వేద పరిరక్షణకు టీటీడీ చేపడుతున్న చర్యలను నా చిన్నతనం నుంచే చూస్తున్నా. సనాతన ధర్మానికి హాని కలిగించడానికి కొందరు ప్రయత్నిస్తున్నారు. సనాతన ధర్మానికి హాని కలిగించడం అంటే తమకు తాము హాని చేసుకున్నట్లే. సనాతన ధర్మం వల్లే ప్రపంచ శాంతి సాధ్యమవుతుందని వారు గ్రహించాలి. సామాన్య ప్రజలకు కూడా సనాతన ధర్మం గురించి మరింత తెలియజేయాలి.శ్రీ యదుగిరి యతిరాజ స్వామీజీ, శ్రీ యదుగిరి యతిరాజ మఠం, మేల్ కోటె.ధార్మిక సదస్సు నిర్వహించిన తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి, కార్యనిర్వహణాధికారి ధర్మారెడ్డికి మా కృతజ్ఞతలు. తిరుమల తిరుపతి దేవస్థానం ఎన్నో మంచి కార్యక్రమాలు చేపడుతోంది. ఈ కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆశిస్తున్నాను.శ్రీ రాఘవులు, విశ్వ హిందూ పరిషత్ అంతర్జాతీయ కార్యదర్శిపారాయణాల్లో మహిళల్ని బాగస్వాములను చేయాలి. ప్రచారకులను అన్ని ప్రాంతాలకు పంపి ధర్మ ప్రచారం చేయాలి. మత మార్పిడుల నివారణకు చర్యలు తీసుకోవాలి. యువత, బాలల్లో ధార్మిక ప్రచారం కోసం ఒక్కో స్వామీజీ ఒక్కో జిల్లాను దత్తత తీసుకోవాలి.

యోగాతో ఆరోగ్యం ..ఎమ్మెల్యే వెలగపల్లి

విశాలాంధ్ర - గూడూరు : ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు యోగా సనాలు, వాకింగ్ చేయాలని గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు సూచించారు. గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషా రెడ్డి ప్రభుత్వ స్టేడియంలో వాకర్స్ అసోసియేషన్, క్రీడా కారుల ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యేను ఘనంగా సత్క రించారు. స్టేడియం అభివృద్ధికి ఎమ్మెల్యే చేసిన కృషిని వారు కొని యాడారు. ఎమ్మెల్యే సొంత నిధులతో క్రీడాకారులకు హాకీ సామగ్రి అందజేశారు. అలాగే అమరావతి ఆసుపత్రుల అధినేత డాక్టర్ రమ ణయ్య సతీమణి నిర్మల సహకారంతో యోగాసనాలు చేసేందుకు అవసరమయ్యే యోగా మ్యాట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే వరప్రసాద్ రావు మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటే ఆసుపత్రులకు వెళ్ళాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి రోజూ యోగా, వాకింగ్ వంటివి చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. స్టేడియం అభివృద్ధికి, క్రీడాకారులకు తన వంతు చేయూత అందించానని ఆయన వివరిం చారు. జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ కొనిదల మునిగిరీష్ మాట్లాడుతూ గత ఎమ్మెల్యేలు చేయలేని అభివృద్ధి పనులను ఐదేళ్ల కాలంలో చేశారని వరప్రసాద్ సేవలను కొనియాడారు. ఆయన ఎమ్మెల్యేగా గూడూరులో అడుగుపెట్టినప్పటినుండి ఇప్పటివరకూ స్టేడియంను అద్దంలా ఉంచారన్నారు. ఈ కార్యక్రమంలో అసోసి యేషన్ ప్రతినిధులు వేగూరు రాజేంద్ర ప్రసాద్, మునిగిరీష్, నాగేశ్వర రావు, సుబ్రమణ్యం, నరసయ్య, హాకీ కోచ్ దీపక్ ఆకాష్, క్రికెట్ కోచ్ లవ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుండి టీడీపీకి భారీగా చేరికలు

విశాలాంధ్ర - గూడూరు : వైసీపీ నాయకులు మహాజన సైన్యం వ్యవ స్థాపక అధ్యక్షులు చేవూ రు సురేంద్ర ఆధ్వర్యంలో భారీగా టీడీపీలో చేరా రు. ఆదివారం గూడూరు టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వైసీపీ నాయకులు సుమారు వంద కుటుంబాలను చిల్లకూరు మండల ఎన్ఆర్ పల్లి గ్రామం నుండి టీడీపీలోకి ఆహ్వానించారు. టీడీపీ కండువాలా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. టాడీపీలో చేరిన వారిలో 8వ వార్డు మెంబర్ చీపినేటి అన్వేష్, 11వ వార్డు మెంబర్ బాలిపాక దనంజయ, అద్దంకి పెంచలయ్య, బాలిపాక దనయ్య, గుండాల సుధీర్, సులూరు చెంగయ్య, పిచ్చుక శ్రీనివాసులు, సుకుమార్, తల్లు సుబ్బారావు, పోలిచర్ల పరుశురాం, కంబేపల్లి ఏడుకొండలు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ నాయకులు ఆబాక రమణా రెడ్డి, పుచ్చలపల్లి జనార్దన్ రెడ్డి, తంబయ్య, చాట్ల రవి, నాయకులు జిల్లా అధికార ప్రతి నిధి బిల్లు చెంచురామయ్య, మైనారిటీ అధ్యక్షులు ఎండీ అబ్దుల్ రహీమ్, చిల్లకూరు మండల ప్రధాన కార్యదర్శి నెలటూరు చిరంజీవి, యల్లసిరి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి ఆలయానికి పటిష్ట భద్రత ఏర్పాటు చేద్దాం

-ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి పటిష్ట భద్రత ఏర్పాటు చేద్దామని ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు చెప్పారు. రెండు రోజుల కిందట రాత్రివేళలో 14ఏళ్ల బాలుడు ఒకరు ఆలయ మూడవ గేటు సమీపంలో ప్రాకారం దాటి లోనికి ప్రవేశించిన సంగతి తెలిసిందే. ఈ ఘటన శ్రీకాళహస్తిలో కలకలం రేగింది. ముక్కంటి భక్తులు కూడా ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో అంజూరు తారక శ్రీనివాసులు ఆదివారం భద్రతా సిబ్బంది, ఆలయ అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు. భద్రత విధుల్లో ఉన్నవారి ఇబ్బందులు, సలహాలు స్వీకరించారు. ఇంజనీరింగ్ శాఖ సూచనలు పరిగణలోకి తీసుకున్నారు. ఆలయంలో మూడంచెల భద్రతా వ్యవస్థతో పర్యవేక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆలయ పైభాగంలో నిరంతర గస్తీకి ఫ్లడ్ లైట్ల ఏర్పాటు చేయాలన్నారు. ఆలయ నాలుగు గోపురాల్లో వాచ్ టవర్స్ ఏర్పాటు చేసి తగిన సిబ్బంది నియమించాలన్నారు. భద్రతా సిబ్బంది మధ్య కమ్యూనికేషన్ కోసం మరో 30 వాకీ టాకీలు వెంటనే అందించాలన్నారు. శివయ్య గోపురం నుంచి బిచ్చల గాలిగోపురం వరకు పెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఆలయ శిఖర భాగంలో రాత్రివేళ ఫోకస్ లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రాకారం లోపల మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పహారా సమయంలో ప్రస్తుతం ఉన్న సిబ్బందిని పెంచే విధంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, సీ ఎస్వో నాగభూషణం, ఏఈ శివ కిషోర్, సెక్యూరిటీ ఇంచార్జ్ మణి, ఎస్.టి.ఎఫ్, హోంగార్డులు పాల్గొన్నారు.

నూతన వాహనాలను ప్రారంభించిన మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : చిత్తూరు సర్కిల్‌కు సంబంధించి నూతనంగా 10 వాహనాలు కొనుగోలు మంత్రి చేతులు మీదుగా తిరుపతిలో ప్రారంభోత్సవం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అటవీ శాఖ బాగా పనిచేస్తుందని మరింత మెరుగ్గా అటవీ సిబ్బంది పనిచేసేందుకు వాహనాలు అందిస్తున్నామన్నారు. ఎర్రచందనం ఉన్న ప్రాంతాల్లో మరిన్ని వాహనాలు కొనుగోలు చేస్తున్నామన్నారు. ఏనుగులు ఎక్కువగా ఉన్న చిత్తూరు, శ్రీకాకుళం లాంటి ప్రాంతాల్లో కూడా వాహనాలు అందిస్తున్నామన్నారు. 2010 లో తాను అటవీ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు వాహనాలు అందించామని ఇప్పుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వాహనాలు అవశ్యకత తెలుపగానే కొనుగోలుకు అంగీకరించారన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 40శాతం:సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నామినేటెడ్ పదవుల్లో 40శాతం బీసీలకు ఇస్తామని ఆ పార్టీ నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. శ్రీకాళహస్తి మండలం తొండమానుపురంలో ఆదివారం 'జయహో బీసీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తెస్తామన్నారు. శ్రీకాళహస్తి మండలంలో బీసీలకు పెద్దపీట వేసిన ఘనత బొజ్జల గోపాలకృష్ణారెడ్డిదే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కామేష్ యాదవ్, బీసీ సెల్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు దొరై రాజ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు రెడ్డివారి గురవారెడ్డి, దశరథాచారి, చెంచయ్యనాయుడు, బత్తి రెడ్డి, ఈశ్వరరెడ్డి, పాపిరెడ్డి, రవీంద్రనాథరెడ్డి, మాజీ ఎంపీపీ విజయ లక్ష్మి, యువరాజు, ఉమేష్, యంయస్ రెడ్డి, కృష్ణ యాదవ్, మాజీ జడ్పీటీసీ వాణి, వెంకటముని, సుబ్రహ్మణ్యం, భాస్కర్ గౌడ్, ప్రతాప్, బుజ్జి, చిన్నరెడ్డి, మునిరాజా, రాఘవులు, గురవయ్య, గుణ యాదవ్, యుగంధర్, చిన్న బత్తెయ్య, చిన్న చెంగయ్య, మునీంద్ర, వెంకటరెడ్డి, సతీష్, అంకయ్య, భాస్కర్, రామచంద్రయ్య, వినయ్ కుమార్, కోడూరు చెంగయ్య, కోడూరు రత్నం, వెంకటముని రెడ్డి, ఈశ్వర్ కుమార్, మునంద్ర గౌడ్, నరసింహులు, నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటింగ్ శాతం అధికంగా ఉన్న స్థానాలను

దేవాంగ కులస్తుల అభ్యర్థులకు కేటాయించాలి

రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు

విశాలాంధ్ర- సత్యవేడు:రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటింగ్ శాతం అధికంగా ఉన్న స్థానాలలో దేవాంగ కులస్తుల అభ్యర్థులకు కేటాయించి వారికి పోటీ చేసే అవకాశం కల్పించాలని రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మన్నె ముద్దు శ్రీనివాసులు ప్రధాన రాజకీయ పార్టీలను కోరారు.మంగళగిరిలో దీనిపై ఆదివారం జరిగిన దేవాంగ ఆత్మగౌరవ సభకు స్థానిక దేవాంగ సంక్షేమ సంఘం నేతలు పలువురు మద్దతు పలికారు.ఈ సందర్భంగా సత్యవేడు ప్రెస్ క్లబ్లో స్థానిక దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మన్నె ముద్దు శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో చీరాల,రాజమండ్రి రూరల్, హిందూపురం, పుట్టపర్తి వంటి అసెంబ్లీ నియోజకవర్గాల్లో దేవాంగ సామాజిక వర్గం అధికంగా ఉందన్నారు.ఇందులో భాగంగానే గతంలో కూడా సామాజిక వర్గానికి సంబంధించి రాజమండ్రి రూరల్లో చందన రమేష్,చీరాలలో దివంగత చంద్రమౌళి,పుట్టపర్తిలో నిమ్మల క్రిష్టప్ప తదితరులు ఎమ్మెల్యేలుగా గెలిచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.ఇదే తరహాలో హిందూపురం ఎంపీ స్థానాన్ని కూడా దేవాంగ కులస్తులకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రధాన రాజకీయ పార్టీలు దేవాంగ సామాజిక వర్గం అధిక ప్రాబల్యం ఉన్న అసెంబ్లీ స్థానాల్లో దేవాంగ అభ్యర్థులకు అవకాశం కల్పిస్తే విజయ దుందుభి మోగిస్తామన్నారు.సత్యవేడు దేవాంగ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బండారు మోహన్ బాబు మాట్లాడుతూ జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఏ పార్టీ అయితే ఇటు అసెంబ్లీ, అటు ఎంపీ స్థానాలు సంబంధించి దేవాంగ కులస్తులను గుర్తించి వారికి సముచిత స్థానం కల్పిస్తుందో ఆ పార్టీకి తమ జాతి మద్దతు తప్పనిసరిగా ఉంటుందన్నారు.అంతకుమునుపు దేవాంగ ఆత్మగౌరవ సభకు సంబంధించి గోడ పత్రికలను సంఘం నేతలు ప్రదర్శించారు.ఈ సమావేశానికి రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యుడు యారాశి మురళీకృష్ణ,స్థానిక దేవాంగ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మన్నే గణపతి, ఆర్గనైజర్ సెక్రెటరీ మన్నే ఉదయ్ కుమార్, ఉమ్మిట బాలగుర్రప్ప,జక్కల శివానందం,సుబ్రహ్మణ్యం,దేవాంగ సంఘం మీడియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బీసీలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

మాజీ మంత్రి అమర్నాథరెడ్డి

విశాలాంధ్ర - పలమనేరు :టిడిపికి వెన్నెముక లాంటి బీసీలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మాజీ మంత్రి అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఆధ్వర్యంలో ఆదివారం జయహో బీసీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మార్కెట్ యార్డ్ వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూజలు చేపట్టి పెట్రోల్ బంక్ నుంచి ముత్తావారిపాళ్యం మీదుగా పార్టీ కార్యాలయం వరకు ఆ పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా నాయకుల నినాదాలతో పుర వీధులు హోరెత్తగా నాయకులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. తదనంతరం జరిగిన సమావేశానికి మాజీ మంత్రివర్యులు అమర్నాథ్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....కీ. శే. నందమూరి తారక రామారావు గారు పార్టీ పెట్టిన తర్వాతనే బలహీన వర్గాలకు రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు లభించింది.ఆనాడే రాజకీయంగా, ఆర్థికంగా, సామాజిక పరంగా బీసీలను ముందుకు తీసుకొచ్చి చదువుకున్న బీసీ యువకులను శాసనసభ్యులుగా మంత్రులుగా చేసిన పార్టీ తెలుగుదేశంనేనన్నారు ఆనాడు బీసీలకు స్థానిక సంస్థలలో 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తే దాన్ని ఈ ప్రభుత్వం 24 శాతానికి తగ్గించి 10 శాతం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో జగన్ రెడ్డి అవకాశాన్ని పోగొట్టాడారు. జనసేన, తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టాక బలహీన వర్గాల తో కలిసి అధికారాన్ని పంచుకునేది కూడా తెలుగుదేశం ప్రభుత్వమే నని నియోజకవర్గ బాధ్యుడిగా రేపు అధికారం వచ్చాక నియోజకవర్గంలో అధికారాన్ని పంచే బాధ్యత నేను తీసుకుంటాన న్నారు.నా ఎస్సీలు, నా బీసీలు, నా మైనారిటీలని చెప్పుకునే జగన్ రెడ్డి నేడు ఎస్సీలను చూస్తే పూర్తిగా శాసనసభ్యులను కింద నుంచి పైకి పైనుంచి కిందకు ప్రమోషన్ ఇస్తున్నాడు.... బీసీలను వారి నియోజకవర్గము నుంచి ఒక్క నియోజకవర్గాలకు పొమ్మంటున్నారు. మరి కొంతమందికి సీట్లు లేదంటున్నారు.జగన్మోహన్ రెడ్డి బీసీలకు చిత్తశుద్ధితో పనిచేసే పరిస్థితి లేదన్నారు .బీసీలను పూర్తిగా నమ్మే పరిస్థితి వైకాపా ప్రభుత్వానికి జగన్ మోహన్ రెడ్డికి లేదన్నారు .బీసీలు ఎంత చేసినా వీరు తెలుగుదేశం పార్టీతో ఉంటారనే అనుమానంతో ఈరోజు బీసీలకు అన్యాయం చేస్తున్నాడు .బలహీన వర్గాలు తెలుగుదేశం పార్టీతో కలిసి ముందుకెళ్లాలి... భావితరాల భవిష్యత్తుకు బాటలు పరచాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దంపూరి భాస్కర్ యాదవ్, సుబ్రహ్మణ్యం గౌడు, చాంద్ బాషా, జయహో బీసీ ఇంచార్జ్ వెంకటేష్ యాదవ్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, పార్టీ పరిశీలకులు జయప్రకాష్, పలమనేరు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు శివకుమారి, పలమనేరు నియోజకవర్గ బీసీ సెల్ నాయకులు నాగభూషణం, స్వతంత్ర బాబు, శ్రీనివాసులు, గిరి మరియు పలమనేరు పట్టణ నాయకులు కుట్టి, ఆమ్లా, కాజా, నాగరాజు, మండల పార్టీ నాయకులు నాగరాజు రెడ్డి, గణేష్, సెల్వ, పెద్దబ్బ, వెంకటముని రెడ్డి, వాసు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహిస్తాం:ఎస్పీ

విశాలాంధ్ర- చిత్తూరు: త్వరలో జగనున్న సార్వత్రిక ఎన్నికలను జిల్లాలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రశాంతంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది జిల్లా నూతన ఎస్పీ జాషువా తెలిపారు. ఆదివారం ఆయన చిత్తూరు జిల్లా ఎస్పీగా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఈ జిల్లాలో డిఎస్పీగా పనిచేసినందున ఈ జిల్లాపై మంచి అవగాహన ఉందన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. జిల్లాలో స్వేచ్ఛ వాతావరణం లో ప్రజలు నిర్భయంగా ఓటు వేసే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నియమావళి కచ్చితంగా అమలయ్యే విధంగా చూస్తామన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నారు. అసాంఘిక శక్తుల పైన ఉక్కు పాదం మోపుతామన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణా తో పాటు గంజాయి వంటి మాదక ద్రవ్యాలు విక్రయాలు నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఇతర శాఖల అధికారుల సమన్వయంతో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తామన్నారు.

విశాలాంధ్ర
అభ్యుదయం
విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

తిరుపతి, వరదయ్యపాలెం, డక్కిలి, దొరవారిసత్రం, తడ, సూళ్ళూరుపేట రూరల్, గూడూరు రూరల్,
వెంకటగిరి రూరల్, నగరి, పూతలపట్టు, నిండ్ర, తవణంపల్లి, పెనుమూరు,
ఎస్.ఆర్.పురం, చిత్తూరు రూరల్, పలమనేరు రూరల్, గుడుపల్లి, శాంతిపురం

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 94909 52134